సంవత్సరం 11 సంచిక 244 రిజిస్టర్ హెచ్ నెం 45 స్థాపితం 1925

గోలకొండపత్రిక

1—8—1958 హైదరాబాదు శుక్రవారం

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి ఎం. ఏ.

4 పేజీలు 7 నయాపైసలు

ఆహార పదార్థాల వ్యర్థం: నెహ్రూ హెచ్చరిక

న్యూఢిల్లీ, జులై 31: ఆహార పదార్థాలు వ్యర్థం కాకుండా ప్రజలే జాగ్రత్త పడకుంటే ప్రభుత్వం సౌకర్యం కల్పించుకొని నియమాల్ని విధించవలసి వస్తుందని ప్రధాని నెహ్రూ నేడు హెచ్చరించారు. ధనికులు హోటల్స్‌లో ఎంతో ఆహార పదార్థాల్ని వ్యర్థపుచ్చుతారనీ, ఆహారకొరత ఉండగా యిదితగని పని అనీ ఆయనన్నారు. వారు జాగ్రత్త పడకుంటే ప్రభుత్వం ఆహార పరిమితిని నిర్ణయించవలసి వస్తుందన్నారు. బియ్యం, గోధుమ మినహా మిగతా పదార్థాల్ని వారు ఎక్కువ తినవచ్చునన్నారు. వివాహాలు, యితర ఉత్సవాలలో వ్యర్థం కాకుండా చూడాలి.

ఫ్యాన్స్, మరియు ఇతర ప్రఖ్యాతిపహించిన తయారీలు
ఎలక్ట్రిక్ మోటార్ పంపు సెట్లు, కుటుంబములకు, వ్యవసాయమునకు, పారిశ్రామిక సంస్థలకు పనికివచ్చు పంపుసెట్లు,
అంగీకరింపబడిన డిస్ట్రిబ్యూటర్లు,
ఉపద్రష్ట & సన్స్,
1. దుర్గాభవన్, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్. ఫోన్: 6914

ఇరాక్‌ను చాలదేశాలు గుర్తించడంతో యుద్ధప్రమాదం తప్పింది

త్వరలో మూడు సహకార నూలు మిల్లులు

హైదరాబాదు, చీరాల, ఉరవకొండల్లో స్థాపించబడగలవని ముఖ్యమంత్రి

ఆదోని, జులై 31

హైదరాబాద్, చీరాల, ఉరవకొండల్లో మూడు సహకార నూలుమిల్లులు త్వరలో స్థాపించడానికి తలపెట్టబడినట్లు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి గతరాత్రి ఎమ్మిగనూరులో రాయలసీమ చేనేత పారిశ్రామిక సహకార సంఘాల ద్వితీయమహాసభను ప్రారంభిస్తూ ప్రకటించారు.

చేనేత సహకార సంఘాలకు కేవలం సహాయపడే నిమిత్తం ఒక ప్రత్యేక బ్యాంకును ఏర్పాటు చేయడానికిప్రభుత్వం సాయశక్తులా కృషిచేస్తున్నదని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ విషయంలో కుటీర పరిశ్రమల సలహా సంఘం, భారత రిజర్వు బ్యాంకులతో సమాలోచనలు సాగుతున్నాయి.

చేనేత పరిశ్రమ రంగంలో సహకారోద్యమాన్ని ప్రచారానికి తెచ్చిన ఎమ్మిగనూర్ చేనేత సహకార సంఘాధ్యక్షుడు శ్రీ ఎం. సోమప్ప కృషిని ముఖ్యమంత్రి ప్రశంసించారు.

ఆంధ్రలో తయారవుతున్న చేనేత వస్త్రం చాల నాణ్యమైనదనీ దానికి విదేశాల్లోకూడా గిరాకీ ఉంటుందదనడంలో ఆశ్చర్యంలేదనీ సహకార మంత్రి మెహదీనవాజ్ జంగ్ అన్నారు.

ఆంధ్రప్రదేశ్ చేనేత సహకార సంఘం అధ్యక్షుడు, డిప్యూటీ స్పీకర్ అగు శ్రీ కొండా లక్ష్మణ్ రాష్ట్రప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వాలు కూడా చేనేత పరిశ్రమపట్ల సవతితల్లి ప్రేమ చూపుతున్నాయన్నారు. మద్రాసు రాష్ట్రంలోకన్న ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కువ చేనేత మగ్గాలున్నప్పటికీ కేంద్రం నెస్సునిధినుండి మద్రాసునే ఎక్కువ కేటాయించినట్లాయన పేర్కొన్నారు.

లఘు పరిశ్రమలమంత్రి శ్రీ అనగాని భగవంతరావు, కార్మిక మంత్రి శ్రీ డి. సంజీవయ్యకూడా ప్రసంగించారు. (యు-పి-ఐ)

ఈభూసంస్కరణలబిల్లు అంశాలు వెనుకడుగుకు సూచనలు

కాంగ్రెసు ఉప సంఘ సభ్యుడు శ్రీ సి. హెచ్. హెడా విమర్శ

హైదరాబాదు, జులై 31

తెలంగాణాలో భూమి గరిష్ఠ పరిమితిని పెంచడానికి తోడ్పడుతున్న యీ ప్రస్తుత భూసంస్కరణలు ప్రగతి సూచకాలు కావనీ వెనుకడుగేనని లోకసభ కాంగ్రెసుసభ్యుడు శ్రీహరిశ్చంద్ర హెడా నేడొక ప్రకటనలో అన్నారు.

భూ సంస్కరణలను సత్వరపరచడానికి అనువైన విషయాలనుగురించి పనిచేసేందుకు ఏర్పాటైన కాంగ్రెసు ఉపసంఘం లో శ్రీ హెడా ఒక సభ్యుడు.

ప్రస్తుతం తెలంగాణాలో అమల్లో ఉన్న సీలింగ్ ప్రకారం లాభం పొందిన పేదరైతులకు నూతనమైన బిల్లు అంశాలవల్ల నష్టం రాకూడదని శ్రీ హెడా పేర్కొన్నారు.

వెనుకటి హైదరాబాదు ప్రభుత్వం తయారు చేసిన ప్రగతి సూచకమైన శాసనంవల్ల ఆంధ్ర ప్రదేశ్ రెవెన్యూ మంత్రికి స్వరైన అభిమాన దృష్టి లేకపోవడం తనకు విచారం కల్గిస్తున్నదని శ్రీ హెడా అన్నారు. ఆంధ్ర ప్రాంతములో సంస్థాగతంగా గాని లేదా నిజంగాగాని అదీకాక సహజసిద్ధంగా గాని ఎన్ని కష్టనష్టాలున్నప్పటికీ వెనుకడుగువెయ్యడం పనికిరాదని ఆయన అభిప్రాయం వెల్లడించారు. ఒక ప్రాంతం ముందడుగువేస్తుంటే దాన్ని వెనుకకు లాగడం మంచిదికాదు. కాకుంటే నికృష్టమైన ప్రాంతీయ దురాక్రమణ విరోధాలను ప్రజ్వలింపజేసినట్లు కాగలదు అని కూడా శ్రీ హెడా హెచ్చరించారు. ఒకవంక దేశభక్తితో చెమటోడ్చి కష్టపడి జాతి లుపునకు అనుగుణంగా అధికోత్పత్తి సాధిస్తున్నరైతాంగంఉండగా ఆసామర్థ్యంతో ప్రగతిదూరమైన దృక్పథంగల రైతాంగం వెనుకబడిందనిచెప్పి వారికి తోడుగా మిగతావారిని దిగలాగుతామనడం సబబైన పద్ధతికాదని శ్రీ హరిశ్చంద్ర హెడా పేర్కొన్నారు.

బగ్దాదు కూటమిపై పీపుల్స్ డైలీ వ్యాఖ్య

పెకింగ్, జులై 31

బగ్దాదు ఒప్పందం బద్దాము లేని ఒప్పందమని బగ్దాదుకు వ్యతిరేకంగా చేసుకొన్నఒప్పందమని పెకింగ్ పీపుల్స్ డైలీనేడు వ్యాఖ్యానించినది యునైటెడ్ స్టేట్సు దురాక్రమణ ఉద్దేశంతో తన ఆయుధంగా వాడుకొనుటకు ఈ కూటమిని సిద్ధం చేసుకొన్నదని దీని వల్లనే మధ్యప్రాచ్యంలో క్లిష్టతలు పెరుగుచున్నవని ఈపత్రిక అభిప్రాయపడినది.

బద్దాదు ఒప్పందానికి ఇరాక్ ప్రజలతిరుగుబాటు చావుదెబ్బలాంటిది. దీనితో సామ్రాజ్యవాదులకు కంగారు పుట్టినది. అందువల్లనే లెబనాన్, జోర్డాన్‌లలో సైన్యాలదింపి ప్రత్యక్ష జోక్యానికి దిగారు అని వ్రాసినది ఈపత్రిక.

బగ్దాద్‌లో ప్రేలుళ్లు

ఒక అగ్ని ప్రమాదం కూడా

బగ్దాద్, జులై 31

బగ్దాద్ నగరపు తూర్పు ప్రాంతంలోని ఒక వంటచెరకు డిపోలో అగ్నిప్రమాదం సంభవించిన తర్వాత నిన్న బగ్దాద్‌లో రెండు పెద్ద ప్రేలుళ్లు జరిగాయి.

మంటలు ఆకాశంలో 150 అడుగుల ఎత్తువరకు లేచాయి. పొగతో నల్లమబ్బులు క్రమ్మాయి.

మంటల్ని చల్లార్చడానికిగాను రాత్రిఅంతా కర్ఫ్యూ విధించబడింది

టిబెట్ తూర్పుభాగంలో తిరుగుబాటు

దాదాపు 65వేల మంది మరణించి ఉంటారని వార్త

లండన్, జులై 31

తూర్పుటిబెట్‌లోగల చైనా సైన్యాలకు వ్యతిరేకంగా జరిగిన తిరుగుబాటులో దాదాపు 50 వేల చైనీయులు 15 వేల టిబెట్‌నివాసులు మరణించారని తెలుస్తున్నది.

కొన్ని నెలల నుండి ఈ తిరుగుబాటుకై ప్లాను వేయబడినదని "డైలీ" టెలిగ్రాఫ్ పత్రిక విలేఖరి వ్రాస్తున్నాడు. టిబెట్‌లో ఉత్తరానగల పెంపో యాంగ్ రాష్ట్రానికి ఖాళత దేశపు సరిహద్దువరకు ఈ విప్లవం వ్యాపించినది ఇందు రోజుకు 300 వరకైనా కనీసం మరణిస్తూ ఉన్నారని సరియైన సమాచారం అందడం లేదని ఈతను పేర్కొంటున్నాడు.

గెరిల్లా యుద్ధ పద్ధతిన ఈ తిరుగుబాటు 1950 నుండి జరుగుచున్నదని చైనీయుల పైటిబెట్ ప్రజలకు విద్వేషము పెరుగుచున్నదనికూడా పేర్కొనబడుచున్నది.

బాణసంచాల ఫ్యాక్టరీలో ప్రేలుడు

ఆరుగురి మృతి, ఎనిమిది మందికి గాయాలు

టోకియో, జులై 31

టోకియోకు పరిసరంలోగల బాణసంచాల ఫ్యాక్టరీలో జరిగిన ప్రేలుడు వల్ల ఆరుగురు కార్మికురాండ్రు మరణించారు. ఎనిమిది మందికి తీవ్రంగా గాయాలు తగిలినవి.

ఈఫ్యాక్టరీలో ఆకాశమునకు ఎగురవేయు రాకెట్లు తయారుచేయు పనిలో 40 మంది కార్మికురాండ్రు నియోగించబడి ఉండిరి. ఆ సందర్భంగానే ఈ ప్రేలుడు సంభవించినది.

ఇరాక్ ప్రభుత్వానికి ఇరాన్ పరిగణన

టెహరాన్, జులై 31

ఇరాక్ రిపబ్లిక్ ప్రభుత్వాన్ని ఇరాన్ ప్రభుత్వం నేడు పరిగణించినట్లు అధికార ప్రతినిధి ఒకరు ప్రకటించారు.

లండన్‌లో జరిగిన బగ్దాద్ కూటమి రాజ్యాల సమావేశంలో చర్చల అనంతరం యీ నిర్ణయం తైసానబడింది-

అయినా పశ్చిమ ఆసియాలో విదేశసైన్యాలు ఉన్నంతకాలం పరిస్థితి చక్కబడదని నెహ్రూ

లెబనాన్ కొత్త అధ్యక్షుని ఎన్నిక జరగడంతో అమెరికాసైన్యాలు ఉపసంహరించుకో బడగలవని ప్రధాని ఆశాభావం

న్యూఢిల్లీ, జులై 31

పశ్చిమ ఆసియా దేశాలలో విదేశీ సైన్యాలున్నంత కాలం అక్కడ ప్రమాదం ఉంటుందని ప్రధాని నెహ్రూ నేడిక్కడ ఉద్ఘాటించారు. ఈ దేశాల ప్రజలకూ, విదేశీ సైన్యాలకూ మధ్య సమరం జరిగే ప్రమాదం ఉందని నెహ్రూ అన్నారు. లెబనాన్ కొత్త అధ్యక్షుని ఎన్నుకొన్నందున అమెరికా అక్కడినుండి తన సైన్యాల్ని ఉపసంహరించుకోగలదనే ఆశాభావాన్ని నెహ్రూ వ్యక్తపరిచారు.

అధినాయక సమావేశంలో లెబనాన్, జోర్డాన్‌లనుండి విదేశీ సైన్యాల ఉపసంహరణ, పశ్చిమ ఆసియాలో చిన్న దేశాలు స్వాతంత్ర్యాన్ని నిలుపుకొని అగ్రకూటములంటే భయం లేకుండా ఎలా మనగలవు? అనే అంశాలే ముఖ్య చర్చనీయాంశాలుగా ఉంటాయని నెహ్రూ అభిప్రాయపడినారు. ఇరాక్ రిపబ్లిక్‌ను అనేక దేశాలు గుర్తించడంతో ప్రపంచయుద్ధ ప్రమాదం తొలగిపోయిందని నెహ్రూ అన్నారు అయితే యింకా పరిస్థితి కుదుటబడలేదన్నారు.

అధినాయక సమావేశం ఎక్కడ ఎప్పుడు జరుగుతుందో తనకు తెలియదనీ, తనను అంతా ఆహ్వానిస్తేనే హాజరవుతాననీ నెహ్రూ అన్నారు.

తూర్పు ఆసియాలో రెండు కూటములు తమ ప్రాబల్యాన్ని పెంచుకోగోరుతున్నవని నెహ్రూ అన్నారు. పశ్చిమ దేశాలకు సూటె అవసరం ఉంది. రష్యాకు అవి సమీపదేశాలు. రష్యాతో సంప్రతించకుండా ఈదేశాల సమస్యలు పరిష్కారంకావు. మధ్యప్రాచ్యంలోకి వచ్చేహక్కు రష్యాకు లేదని పశ్చిమదేశాల వాదం. మరి వారికి హక్కుఏమిఉంది. బ్రిటన్‌కు సూటె కావాలంటే ధరచెల్లించి కొనవచ్చు కాని ఆ దేశాలపై ఆధిపత్యాన్ని కోరరాదు. ఈ సమస్యపైఒప్పందం అవసరం. లేకుంటే అది అనేక చిక్కు సమస్యలకు దారితీస్తుంది.

అన్ని దేశాలతో స్నేహంగా ఉండే విధానాన్ని అవలంబించాలనేదే భారతదేశ దృక్పథమని నెహ్రూ అన్నారు. మనం ఎవరినీ చెదిరించం. ఇది బలహీనత చిహ్నంకాదు ఎవరైనా మనపై దాడిచేస్తే ఎదిర్చిపోరాడగలం. రష్యాగాని, చైనాగాని మనపై దాడిచేస్తారనే భయం నిరాధారమైనది.

రామలీల మైదానంలో బ్రహ్మాండమైన బహిరంగసభలో ప్రసంగిస్తూ నెహ్రూ ఆలా అన్నారు.

ఐరోపాలో ఆగస్టు రెండో వారంలో సమావేశం

శిఖరాగ్ర సమావేశం ఐరోపాలో ఎక్కడో ఆగస్టు రెండో వారంలో జరుగుతుందని విదేశ వ్యవహారాల పార్లమెంటు సలహాసంఘ సమావేశంలో నెహ్రూ అన్నట్లు తెలుస్తున్నది. ఆ సమావేశంలో పాల్గొనడానికి తాను ఆగస్టు 10 ప్రాంతంలో బయలుదేరవచ్చునన్నారు.

కృపలానీ, కృష్ణమేనన్, డాంగే ప్రభృతులు కూడ హాజరైన ఈ సమావేశం పశ్చిమ ఆసియా పరిస్థితిని చర్చించినది.

ఆగస్టు 12 న జరగాలి

మాక్మిలన్ సూచన

లండన్, జులై 31: బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్ రష్యాప్రధాని క్రుశ్చేవ్ లేఖకు జవాబిస్తూ ఆగస్టు 12 న శిఖరాగ్ర సమావేశం జరగాలని ప్రతిపాదించారు. న్యూయార్క్‌లేక జెనీవాలో భద్రతామండలి ప్రత్యేక సమావేశం శిఖరాగ్రస్థాయిలో జరగాలని ఆయన సూచించారు.

'నేటో' వైఫల్యం

ప్యారిస్, ఆగస్టు 31: పశ్చిమ ఆసియా పరిస్థితిపై అధినాయకసమావేశంలో అవలంబించవలసినకార్యక్రమం గురించి అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సుల మధ్య అభిప్రాయభేదాలు తలెత్తడం వలన 'నేటో' శాశ్వత కౌన్సిల్ నేటి సమావేశం విఫలమయింది.

ఇటలీ, జపాన్ లచే ఇరాక్ గుర్తింపు

ఇరాక్ రిపబ్లిక్‌ను జపాన్, ఇటలీ, మంగోలియాలుకూడా గుర్తించినవి. పాకిస్తాన్ గుర్తించ నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

...—

ఎగువసభ సభ్యుల సభ్యత్వకాలం

31 మందికి 1960 లో, 30 మందికి 62 లో 29 మందికి 64 లో ముగుస్తుందని ప్రకటన

హైదరాబాద్, జులై 31

ఆంధ్రప్రదేశ్ ఎగువ శాసనసభలోని 31 మందిసభ్యత్వం 1960 జూన్ 30 న ముగుస్తుంది. 30 మందిది 1962 లో ముగుస్తుంది. మిగిలిన 29 మందిది 1964 లో ముగుస్తుంది. నేటి గజిటు ప్రకటన ప్రకారం సభ్యత్వ కాలం ముగిసేగడువునుబట్టి సభ్యుల్ని మూడు వర్గాలుగా విభజించారు.

ఎన్నికైన సభ్యులు అందువర్గానికి చెందారనే అంశాన్ని తేల్చడానికి లాటరీ వేస్తారు. నామినేటెడ్ సభ్యుల గడువును గవర్నరే నిర్ణయిస్తారు.

.....

మున్సిపల్ సమ్మెకై చర్యాసంఘం ఏర్పాటు

హైదరాబాద్, జులై 31

హైదరాబాద్, సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్లు, సికింద్రాబాద్ కంటోన్మెంటు బోర్డుల మున్సిపల్ ఉద్యోగుల యూనియన్ల ప్రతినిధుల సమావేశం నిన్న జరిగినప్పుడు మున్సిపల్ సమ్మె నిర్వహణకుగాను శ్రీ టి. గోవిందసింగ్ (మున్సిపల్ మజ్దూర్ సభ కార్యదర్శి-కన్వీనర్), ఎం.సాంబమూర్తి, అమరనాథ్ బర్మన్, ఎ. ఎస్. వెంకటస్వామి తదితరులతో ఒకచర్యా సమితి ఏర్పాటయింది.

ఎంతో కాలంనుండి ప్రయత్నిస్తున్నప్పటికీ తమ కోర్కెలు తీర్చబడనందున ఇక సమ్మె చేయడమే గత్యంతరమైనట్లు ఒక తీర్మానంలో పేర్కొనబడింది

జీతాల రివిజన్, కరవు భృతి హెచ్చింపు, ఆరు రూపాయల నగర భత్యం (జనవరినుండి) మున్సిపల్ ఉద్యోగుల కోర్కెలు.

ఉభయ నగరాల్లోను 7 వేల మంది మున్సిపల్ కార్మికులున్నారు.

కేరళలో భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గ సమావేశం

ఆగస్టు 7 వ తేదీన ఏర్పాటు

హైదరాబాద్, జులై 31

భారత కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కార్యవర్గం ఆగస్టు 7 వ తేదీన త్రివేండ్రంలో సమావేశమౌతుంది. అసలు ఢిల్లీలో ఈ సమావేశం జరగవలసి ఉంది. కాని కేరళ పరిస్థితి దృష్ట్యా కమ్యూనిస్టుపార్టీ అగ్రనాయకులు అక్కడి పరిస్థితిని పరిశీలించేందుకు వీలుగా కార్యవర్గ సమావేశం అక్కడ ఏర్పాటు చేయబడింది. ...

కొత్తజూపూడిలో చెరువు

హైదరాబాద్, జులై 31

కృష్ణాజిల్లా విజయవాడ తాలూకాలోని కొత్తజూపూడి గ్రామంలో చెరువు నిర్మాణానికి 3,26,000 ల అంచనాను లేక ప్రత్యక్ష, పరోక్ష ఖర్చులతో సహా రు 3,74,000ల అంచనాను ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ పని యీ సంవత్సరం నిర్వహించబడుతుంది.

మధ్యప్రాచ్యంపై ఫన్‌ఫనీ పథకం

అమెరికా నాయకులతో ఇటలీ ప్రధాని చర్చల సందర్భంగా మూడు అంశాల సూచన

వాషింగ్టన్, జులై 31

మధ్యప్రాచ్యంలో సుస్థిరపరిస్థితులు కల్పించి ఆర్థికాభ్యుదయాన్ని సాధించగల మూడుఅంశాల పథకాన్ని ఇటాలియన్ ప్రధాని అమింటోర్ ఫన్‌ఫనీ అమెరికా అధికారులకు సూచించినట్లు తెలియవచ్చింది.

గత రెండు దినాలుగా ఫన్‌ఫనీ అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ స్టేట్ సెక్రటరీ జాన్ ఫాస్టర్ డల్లెస్‌లతో చర్చిస్తున్నాడు ఇటాలియన్ ప్రధాని సూచించిన మూడు అంశాల పథకం యిది:

(1) ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యాన గాని ఇతరత్రాగాని ఒక సమావేశం జరిగి అందులో మధ్యప్రాచ్య సమైక్యతను ప్రస్తుత రాజకీయ వ్యవస్థను గౌరవించగలమని అగ్రరాజ్యాలు ఒక శపథ పూర్వకమయిన ఒప్పందానికి రావాలి. (2) మధ్యప్రాచ్య దేశాలు కూడా-ముఖ్యంగా అరబ్ రాజ్యాలు-ఒక సమావేశం జరిపి పరస్పరం అంతరంగిక వ్యవహారాలలో జోక్యానికి దిగబోమనీ, రేడియో ద్వారా గాని పత్రికల ద్వారా గాని విరుద్ధప్రచారాలు సాగించడానికి పూనుకోబోమనీ ఒక ఒప్పందం కుదుర్చుకోవాలి. (3) మధ్యప్రాచ్యం ఆర్థికాభ్యున్నతి నిమిత్తము అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ నొకటి ఏర్పాటు చేయాలి. తగినంత ధనం ఉండి సాయపడగలిగిన ఏ దేశమయినా యీ వ్యవస్థలో చేరవచ్చు. ఇటలీ ఇందుకు సిద్ధంగా ఉంది.

అరబ్ జాతీయతా ప్రవృత్తి ఒక చారిత్రక విశేషమనీ, దానికెట్టి విదేశీ పర్యావాలూ లేవనీ, ఫన్‌ఫనీ అమెరికా పెద్దలకు నచ్చచెప్పగల్గినట్లు చాడని తెలుస్తున్నది.

మధ్యప్రాచ్యంలో ఇటీవల జరిగిన సంఘటనలపై అభిప్రాయాలు ఏర్పరుచుకోడంలో ఇటలీ-అమెరికాలకు ఒప్పందలకుదిరిందని నిన్న చివరిచర్చల అనంతరం ఇటలీ ప్రధాని ఫన్‌ఫనీ అన్నాడు. నాటోఒప్పందానికి విశ్వాసపాత్రంగా వ్యవహరించాలనీ ప్రపంచ ప్రజలందరి శాంతిభద్రతలకు ఐక్యరాజ్య సమితి చార్టరును అనుసరించడమే శరణ్యమనీ ఉభయులూ భావించినట్లు ఫన్‌ఫనీ అన్నాడు.

ఈ ఉదయం ఫన్‌ఫనీ వాషింగ్టన్ నుండి బయలుదేరి లండన్ వెళ్ళాడు. (యు.పి.ఐ)

.....

ఇరాక్‌కు సోవియట్ రాయబారి

గ్రిగోరిఖైట్‌సెల్ నియామకం

మాస్కో, జులై 31

ఇరాక్‌లో సోవియట్ రాయబారిగా గ్రిగోరిఖైట్‌సెల్ నియమింపబడినాడు. ఇప్పటివరకు ఈతను సోవియట్ విదేశాంగ మంత్రాంగంలో మధ్యప్రాచ్య వ్యవహారాల విభాగపు అధిపతిగా పనిచేశాడు.

సికింద్రాబాద్ మేయర్‌గా శ్రీ ఎ. నారాయణస్వామి ఏకగ్రీవ ఎన్నిక

డిప్యూటీ మేయర్‌గా మహ్మద్ సిద్దికి ఎన్నిక: అదే సమయానికి టాంగావాలాల ప్రదర్శనలు

సికింద్రాబాద్, జులై 31

సికింద్రాబాద్ మేయర్‌గా ప్రస్తుత డిప్యూటీ మేయర్ శ్రీ ఎ. నారాయణస్వామి నేడు ఏకగ్రీవంగా ఎన్నుకోబడినారు డిప్యూటీ మేయర్‌గా శ్రీ మహ్మద్ సిద్దీకి (కాంగ్రెసు) కె. ఆర్ అబ్బయ్య (స్వ)ను ఓడించి ఎన్నుకోబడినారు.

శ్రీ ఎ. నారాయణస్వామి (కాం) మేయర్‌గా ఎన్నిక కావడంతోనే మునిసిపల్ కార్పొరేషన్ సమావేశానికి హాజరైన స్థానిక స్వపరిపాలనా మంత్రి శ్రీ డి. సంజీవయ్య కొత్త మేయర్‌కు మేయర్ దుస్తులు తొడిగి పూలమాలవేసి అధ్యక్ష స్థానానికి తీసుకొనివెళ్ళి కూర్చుండబెట్టారు.

ముందుగా ప్రస్తుత మేయర్ శ్రీ అన్నం విశ్వనాథరావు కొత్త మేయర్‌ను అభినందిస్తూ ప్రసంగించారు.

శ్రీ సంజీవయ్య ప్రసంగిస్తూ కార్పొరేషన్ సమావేశంలో తెలుగులో మాట్లాడటం నేర్చుకోవలసిందిగా సలహాయిచ్చారు. రాజకీయాలలోనే నిమగ్నమై కూర్చుండక పౌర సౌకర్యాల్ని అభివృద్ధిపర్చడంలోఐక్యకృషి జరపాలని కార్పొరేటర్లకు విజ్ఞప్తి చేశారు. నగరంలో మురికివేటల నిర్మూలన కృషిని చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. నగరానికి నీటి సరఫరా అభివృద్ధి విషయమై ప్రభుత్వం అన్ని విధాల సహాయమూ చేస్తుందన్నారు ఒక్క గుడిసెకూడా నీరులేక బాధపడరాదనేదే ప్రభుత్వ ఆశయమన్నారు పిన్నవయస్కులైన కార్పొరేటర్లలో ఒకరైన కొత్త మేయర్ ఉత్సాహం, నిజాయితీతో కృషిచేయగలరనే ఆశాభావం వెలిబుచ్చారు. మేయర్‌గా పౌరులకు శ్రీ విశ్వనాథరావు యింత వరకూచేసిన కృషికి తోహార్లు అర్పించారు.

కొత్త మేయర్ శ్రీ నారాయణస్వామి తనను ఏకగ్రీవంగా ఎన్నుకొన్న కార్పొరేటర్లకు కృతజ్ఞతలు తెలుపుతూ స్వార్థాన్ని విడచి పౌర సౌకర్యాల అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషిచేస్తానన్నారు.

కమిషనర్ శ్రీ ధర్మరాజ్ మధూర్, కార్పొరేటర్లు వేద ప్రకాశ్ దుసాజ్, కె.ఆర్ అబ్బయ్య సర్దార్ సింగ్ ప్రభృతులుకూడ ప్రసంగించారు.

డిప్యూటీ స్పీకర్ ఎన్నికలో సిద్దికికి 16 ఓట్లు రాగా అబ్బయ్యకు 8 ఓట్లే వచ్చినవి ఇద్దరు స్వతంత్రులు తటస్థంగా ఉన్నారు.

టాంగావారి ప్రదర్శనలు

కార్పొరేషన్ సమావేశం జరుగుతుండగా సికింద్రాబాద్‌లో సైకిల్ రిక్షాల ప్రవేశానికి అనుమతి నివ్వరాదని కోరుతూ టాంగా డ్రైవర్లు ప్రదర్శనలు జరిపారు. రిక్షాలు వస్తే తమకి శుక్తి ఉండదన్నారు శ్రీ సంజీవయ్య బయటకువచ్చి రిక్షాల ప్రవేశం గురించి యింకవరకూ ఎట్టి నిర్ణయాన్నీ తైకొనలేదనీ ఈ విషయమై టాంగావారి దృక్పథాన్ని పరిశీలించడం జరుగుతుందనీ అన్నారు. అయినా యిది హోం శాఖకు చెందిన అంశమని మంత్రి వివరించారు.

కార్మిక నాయకుల ధోరణి

నేటిరాత్రి సుల్తాన్ బజార్ రఘునాథ్ బాగ్‌లో జరిగిన కార్మిక సమావేశంలో శ్రీ మహదేవ్ సింగ్ ప్రసంగిస్తూ కాయకష్టం గురించీ, కార్మికుల పట్ల సానుభూతి గురించి ప్రభుత్వం చెప్పేది ప్రచారంకోసమేనన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కార్మికుల్ని బానిసలుగా చూస్తుందన్నారు.

మక్దూం మొహియుద్దీన్ "నిరసన దినోత్సవం" సందర్భంగా ఏర్పాటు అయిన ఈ సభకు అధ్యక్షత వహించారు.

శ్రీ ఎస్. సత్యనారాయణ రెడ్డి ప్రభృతులు కూడ ప్రసంగించారు.

లెబనాన్ అధ్యక్షుడుగా చేహాబ్ ఎన్నిక

అన్నివర్గాలు బలపర్చిన సర్వసేనాని ఎన్నికపట్ల ప్రజల హర్షామోదాలు

బీరుట్, జులై 31

లెబనాన్ అధ్యక్షుడుగా ఆదేశ సర్వసేనాని జనరల్ ఫాద్ చేహాబ్ నేటిఉదయం పార్లమెంటులో ఎన్నుకోబడినారు ఆయనకు 48 ఓట్లు రాగా మరోఅభ్యర్థి రేమండ్ ఎడ్డీకి 7 ఓట్లు వచ్చినవి 56 గురు సభ్యులలో ఒకరు హాజరు కాలేదు

అసెంబ్లీగదినుండి రేడియోద్వారా బ్రాడ్‌కాస్టుఅయిన ఆఎన్నికఫలితాన్ని మొత్తం లెబనాన్ ప్రజలంతాఆసక్తితో విన్నారు. అన్నివర్గాల ప్రజలూ రాజధాని అంతటా ఉత్సవ వేడుకల్ని జరుపుకొన్నారు. తిరుగుబాటుదార్ల కేంద్రం బస్తాక్వార్టర్ లోనూ బీరుట్‌లోని యితరచోట్లకూడా సంతోషసూచకంగా తుపాకులు కాల్పబడినవి. చేహాబ్ (55) ఎన్నికపట్ల హర్షం ప్రకటిస్తూ ఊరేగింపులు జరిగినవి.

"క్విట్ తెలంగాణా" ఉద్యమం నిరుపయోగం

హోంమంత్రి శ్రీ రంగారెడ్డి వివరణ

హైదరాబాదు, జులై 31

హోంమంత్రి శ్రీ కె.వి.రంగారెడ్డి నేడొకఇంటర్వ్యూలో తెలంగాణ ప్రభుత్వోద్యోగులఫిర్యాదులను పరిశీలించడానికి న్యూఢిల్లీ నుండి ఒక అనుభవజ్ఞుడైన ఆఫీసర్ సేవల్ని పొందాలనే తన ప్రతిపాదనని రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించినదన్నారు.

"క్విట్ తెలంగాణ" ఉద్యమాన్ని ప్రారంభించాలనే తెలంగాణ సమితి ప్రతిపాదన దురదృష్ట కరమైనదని ఆయనన్నారు.

భూసంస్కరణల ప్రతిపాదనలపై విమర్శలుచేసేవారికివ్యవసాయభూమి సేద్యాలపై ఎట్టిఅనుభవమూ లేదని ఆయనన్నారు.

తెలంగాణ ఉద్యోగుల యిబ్బందుల పరిశీలనకు తాను, శ్రీ జె.వి.నర్సింగరావు, శ్రీ వి.బి.రాజులతో ముగ్గురు సభ్యులుగల కమిటీ నియమించే విషయమై తాను ముఖ్యమంత్రితో చర్చించానని శ్రీరంగారెడ్డిఅన్నారు ఆంధ్ర ఉద్యోగులన్నికూడా సంతృప్తిపరచాలిగనుక కేవలం తెలంగాణ మంత్రుల కమిటీగాక ఢిల్లీనుండి ఉద్యోగిని పిలిపించాలని తాను సూచించానన్నారు.

తెలంగాణ ప్రజలు ఎన్నోఫిర్యాదులు చేస్తున్నా "క్విట్ తెలంగాణ" ఉద్యమంవలన ఎట్టి ఉపయోగమూ ఉండదన్నారు. అయిబ్బందుల్ని తొలగించడానికి తెలంగాణ మహాసభకృషి చేయాలి. అన్ని ఫిర్యాదుల్ని పరిష్కరించడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నది, ఆంధ్ర తెలంగాణ ప్రజలఐక్యత సాధించబడాలి.

అమెరికా ప్రయోగించిన నాల్గవ ఎక్స్‌ప్లోరర్ ఉపగ్రహం

కొన్ని సాంకేతిక వివరాలు

వాషింగ్టన్, జులై 31

అమెరికా ఈ నెల 26వ తేదీని అంతరిక్షంలోకి పంపిన నాలుగవ ఎక్స్‌ప్లోరర్ ఉపగ్రహం దాని ప్రదక్షిణ వలయంలో ప్రతి 110 నిమిషాలకొకసారి తిరుగుచున్నది. ఈ కొత్త ఉపగ్రహం భూమినుంచి గరిష్ఠదూరం (దీనినే 'అపోగీ' అంటారు) 1873 మైళ్ళు (ఎత్తు) వెళ్ళుతున్నది. భూమికి అతిచేరువగా వచ్చినప్పుడు (కనిష్ఠ దూరం-దీనినే 'పెరిగీ' అంటారు) 163 మైళ్ళ ఎడంగా మాత్రం ఉంటుంది. ఈ ఉపగ్రహంనుంచి లభించిన తొలి సమాచారాన్నిబట్టి ఈ వివరాలు తెలియవచ్చినవి.

అంతర్జాతీయ భూభౌతిక సంవత్సర కార్యక్రమంలో పనిచేస్తున్న అమెరికన్ శాస్త్రజ్ఞులు, ఆ కార్యక్రమంలో భాగంగా ఈ ఉపగ్రహాన్ని ప్రయోగించారు. ఈ ఉపగ్రహం అపోగీవద్ద గంటకు 18000 మైళ్ళు, పెరిగీవద్ద గంటకు 14,000 మైళ్ళ వేగంతో పయనిస్తున్నట్టు ఈ శాస్త్రజ్ఞులు అంచనా వేశారు.

ఫ్లారిడాలో కేప్ కానవరాల్ వద్ద జూపిటర్-సి రాకెట్‌తో ప్రయోగించిన ఈ ఉపగ్రహం తూకం 38.5 పౌనులు. దీనిలో అనేక విజ్ఞానశాస్త్ర పరికరాలు అమర్చారు. నేటిరాత్రి 9-37 (ఇండియా కాలమానం) గంటలకల్లా ఈ ఉపగ్రహం 13 ప్రదక్షిణాలు పూర్తి చేసింది.

బులెట్ ఆకారంలో ఉన్న ఈ ఉపగ్రహంలో అమర్చిన విజ్ఞానశాస్త్ర పరికరాలలో, రేడియేషన్ కణాలను గురించి కొత్తసమాచారం సేకరించగల నాల్గు రేడియేషన్ మాపకాలు (కౌంటర్లు)కూడా ఉన్నవి. ఈకృత్రిమ ఉపగ్రహానికి చాల ఎత్తున కడపటి అట్టాంతాలవద్ద ఈ రేడియేషన్ కణాలు ఎదురౌతవి. ఈ నాల్గో ఎక్స్‌ప్లోరర్ ఉపగ్రహంలో రెండు రేడియో ట్రాన్స్‌మిటర్లు ఉన్నవి. ఇవి భూతల రేడియో రిసీవింగ్ కేంద్రాలకు అంతరిక్షంలో సేకరించిన సమాచారం పంపగలవు. ఈ సమాచారం వచ్చింది వచ్చినట్లు అంతర్జాతీయ భూభౌతిక సంవత్సర కార్యక్రమంలో పాల్గొంటున్న అన్నిదేశాలకు పంపుతారు.

ఈ కొత్త ఎక్స్‌ప్లోరర్‌ను అయోవా స్టేటు విశ్వవిద్యాలయపు పదార్థ విజ్ఞానశాస్త్ర విభాగంవారు నిర్మించారు. ఇది ఇంతవరకు ముందు ప్రయోగించిన మొదట, మూడవఎక్స్‌ప్లోరర్ ఉపగ్రహాలకంటే అనేకరెట్లు ఖచ్చితమైన వివరాలు తెలుపగలదని దీని నిర్మాతలు చెబుతున్నారు. ఇందులో ఉన్న 4 రేడియేషన్ సమాచార సేకరణ పరికరాలలో రెండు గైగర్ మాపకాలు, మరిరెండు సింటిలేషన్ మాపకాలు ఉన్నవి.

కాస్మిక్ (విశ్వ) కిరణాలకు అడ్డంగా కవచంగా ఉపయోగించడానికి సీసం పనికి వస్తుందేమో చూడటానికి సీసం కవచం (షీల్డింగ్) పరీక్షలు గూడా జరుపుతున్నది.

ఒక గైగర్ మాపకానికి మూడు మిల్లిమీటర్ల మందపు సీసపు తొడుగు వేశారు. వాతావరణంలో ఎంత రేడియేషన్ ప్రసారశక్తి ఉన్నదీ అందులో ఈ సీసపు తొడుగువల్ల ఎంత నిరోధింపబడుతుందీ అనేది ఈపరికరం నిర్ణయిస్తుంది.

రెండు గైగర్ మాపకం మిగతా ఎక్స్‌ప్లోరర్లలో ఉన్న సమాచారం కనిపెట్టే విధానానికి 1500 రెట్లు అధికంగా చేయగల విధంగా దానిశక్తిని పెంచారు.

ఇక 'సింటిలేషన్' మాపకాలు అనే పరికరాలలో డిటెక్టర్లు (సమాచారం కనిపెట్టేవి), ఫొటో మల్టిప్లయర్లు అనే ఎలక్ట్రానిక్ ట్యూబుల ముఖానికి పులిమనీసీ, నియం అయోడైడ్ కణికలు. రేడియేషన్ ఈ కణికలగుండా పోయినప్పుడు ఈ కణికలు మెరుపులను వెలువరిస్తవి. అప్పుడు ఫొటో మల్టిప్లయర్సు ఈ వెలుగును పెద్దదిగా చేస్తవి. అందువల్ల ఎలక్ట్రానికల్‌గా వాటిని కనిపెట్టటం సులువు అవుతుంది.

ఈ విధంగా అంతరిక్షంలోని అతిశక్తిమంతమైన కణాలు మొదట వెలుతురుగాను, ఆతరువాత కొలతకు వీలుగా ఉండే ఎలక్ట్రానిక్ ప్రవాహాలుగా మార్చబడతవి. ఈ ప్రవాహాలు ఉపగ్రహం లోపలనే ఉండేది.

ఈసూక్ష్మ ఎలక్ట్రానిక్ ప్రవాహాలు నీలుచేసి, అనేక ప్రవాహాల ద్వారా విస్తరింపబడతవి.

రెండు గైగర్ మాపకాలు, రెండు సింటిలేషన్ మాపకాలనుండి వేరువేరుగా వచ్చేసమాచారంబట్టి సమన్వయ పరచబడి రెండు ట్రాన్స్‌మిటర్లకు విడివిడిగా రెండు మల్టిపుల్ నోటీలుగా చేయబడతవి. ఆ సమాచారాన్ని ఈ రెండు రేడియోలు భూతల కేంద్రాలకు ప్రసారం చేస్తుంటవి. ఈ రేడియోలు ఉపగ్రహం బ్యాటరీలో శక్తి ఉన్నంతవరకు దాదాపు రెండు నెలలదాకా—ఇట్లా సమాచారం పంపుతుంటవి.

విళంబినామ సం॥అధిక శ్రావణము॥విదియ
రా. 11-24 ధనిష్ఠ సా 5-35 వరకు
రా. వ. 1-22 మే; 8-6 వరకు
(శాలివాహన శకము: 10-5-1880)
1958 ఆగస్టు 1 శుక్రవారము.

భూన్యంలో ప్రయాణం

"ఎటువంటి పరిస్థితులలో భూపురాతన భావాలను వదలి భూన్యంలో ప్రయాణం చేయడానికి మనము సిద్ధపడరాదు. వాటిని దృష్టిలో ఉంచుకొనే క్రొత్తపంథాలో గమనాన్ని సాగిద్దాం."

—వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 3280

1958 ఆగస్టు 1
శుక్రవారము

తమిళనాడుకాంగ్రెస్ తీర్మానము

కన్యాకుమారిలో యీ వారము జరిగిన తమిళనాడు కాంగ్రెస్ సంఘ సమావేశమునందు, విద్యా సౌకర్యాలను గూర్చి చర్చ జరిగి ఒక తీర్మానము గావించబడినది. ఈ నెలలో జరిగిన కళాశాలల ప్రవేశమును దృష్టిలోనుంచుకొని యీతీర్మానము చేయబడినదేమో యని ఊహించుటకు అవకాశము కలుగుచున్నది. ఎందుకనగా, దేశములో అన్ని రాష్ట్రాలయందును ఒకే విధమైన పరిణామాలు కొన్నిగోచరించు చున్నవి. ఈపరిణామాలు యీ ఊహకు కారణభూతము లగుచున్నవి. ఏమైనప్పటికిని, తమిళనాడుకాంగ్రెస్ చేసిన తీర్మానము దేశమంతటను గమనించబడుట మిక్కిలి అవసరము.

తమిళనాడు కాంగ్రెస్‌గావించిన తీర్మానములో విద్యాసంబంధమైన సౌకర్యాలు కలిగించునప్పుడు (అనగా వృత్తికళాశాలలలో ప్రవేశము, ఉపకారవేతనాలు మొదలైనవి) కులమత ప్రాతిపదికగా తీసికొనుట సరియైన పద్ధతి కాదని ఉద్ఘాటించబడినది. ఈ ఉద్ఘాటనకు కారణము యీ ప్రాతిపదిక ఫలితముగా కలుగుచున్న విపరీత పరిణామాలే యని నిస్సందేహముగా చెప్పవచ్చును. ఏ ఉద్దేశముతో, కులప్రాతిపదికమీద వెనుకబడిన కులాలవారికి ప్రత్యేక సౌకర్యాలు కలిగించబడినవో, ఆ ఉద్దేశానికే అమలులో భంగము కలుగుచున్నట్లు మన అనుభవము ఋజువు చేయుచున్నది. ఈ అనుభవమును గమనించి తమిళనాడు కాంగ్రెస్ యీ విధమైన తీర్మానము చేయుట జరిగినది

వెనుకబడిన తరగతులయొక్కయు, నిమ్నజాతులయొక్కయు అభివృద్ధి సర్వజనులు కోరుచున్నారు. ఆ విషయమై ఎటువంటి అభిప్రాయ భేదాలు లేవు, కాని యీ ప్రాతిపదిక ఫలితముగా తిరిగి డబ్బు కలవారే లాభము పొందుట సమంజసమైన పద్ధతి కాజాలదు. వెనుకబడినతరగతుల సర్టిఫికెట్ల వ్యవహారము, ఇందులో అనేకమైన అవకతవకలు జరుగుచున్నట్లు వెల్లడి చేయుచున్నది. ఈ అవకతవకల ఫలితముగా నిజానికి వెనుకబడిన వారికి న్యాయము కలుగుటలేదు. ప్రతినెలకు అయిదునూర్ల నుండి వేయిరూపాయలవరకును ఇంకను దానికన్న యెక్కువగను వేతనము పొందుచున్నవారు యీ కుల ప్రాతిపదిక ప్రకారము వెనుకబడిన జాతుల సర్టిఫికెట్లనుసంపాదించి,లాభము పొందకలుగుచున్నారు. తత్ఫలితముగా వెనుకబడినతరగతులలో నిజముగా బీదలైనవారికి, సకాలములోసర్టిఫికెట్లుదొరకక, సరియైన న్యాయము లభించక పోవుచున్నదని చెప్పబడుచున్నది. వృత్తికళాశాలలలో ప్రవేశ సందర్భమున ప్రతిభకు తగిన న్యాయము జరుగుటమిక్కిలి అవసరము.

మొత్తముమీద వెనుకబడిన తనముయొక్కప్రమాణము ఒక కుటుంబముయొక్క ఆర్థిక పరిస్థితియని నిస్సందేహముగాచెప్పవచ్చును. అందుచేత వెనుకబడిన వారికి న్యాయము కలుగవలెననినచో, కేవలము కుల ప్రాతిపదికనుఅనుసరించుట కన్న ఆర్థిక ప్రాతిపదికను అనుసరించుట బాగుగా నుండగలదు. పేదవారు యేకులమువారైనను ప్రోత్సహించదగినవారే; దరిద్రమును నిర్మూలించుట మన ఆశయము. ఆర్థికముగా వెనుకబడినవారి పరిస్థితిని అభివృద్ధి చేయుట మన ఆదర్శము. కుల, మత, విచక్షణారహితమైన సామ్యవాద సరళి సమాజమును స్థాపించి, ప్రతివారికి కడుపునిండ కూడు, ఒడలినిండ బట్ట, నివసించుటకు తగినవసతి, అర్హమైన విద్యా, వైద్య సౌకర్యాలు కలిగించుట మన లక్ష్యమైయున్నది. ఈ లక్ష్యమును దృష్టిలో నుంచుకొని దేశపరిస్థితులను గమనించి, తమిళనాడు కాంగ్రెస్, విద్యా సౌకర్యాల కొరకు కులప్రాతిపదిక సరియైనది కాదనియు, ఒక కుటుంబముయొక్క ఆర్థిక పరిస్థితిని ప్రాతిపదికగా తీసికొని విద్యా సౌకర్యాలను కలిగించవలెననియు చేసిన తీర్మానము సకాలములో చేయబడిన సమంజసమైన నిర్ణయము.

అమ్మానుకు రాబర్టు మర్ఫీ రాక

బీరుట్, జులై 31

అమెరికన్ అండర్ సెక్రెటరీ ఆఫ్ స్టేట్ రాబర్టు మర్ఫీ ఇక్కడినుండి అమ్మాన్‌కు వెళ్ళిపోయినాడు. జోర్డాను రాజధాని అమ్మాన్‌కు వెళ్ళేవరకు ఈతని ప్రయాణసమాచారాన్ని అమెరికా దౌత్య కార్యాలయం వెల్లడి చేయలేదు.

గ్రామదానకార్యకర్తలు, సమాజ వికాస ఉద్యోగులు

ఎక్కువ సహకారానికై అభ్యర్థన

హైద్రాబాద్, జులై 31

గ్రామ రాజ్య సాధనకై సమాజ వికాస కార్యక్రమ ఉద్యోగులు మరియు గ్రామదాన కార్యకర్తల ఎక్కువ సమన్వయత సహకారం అవసరమని ఈ మధ్య ముఖ్యమంత్రికి అందచేయబడిన మెమొరాండంలో ఆంధ్రప్రదేశ్ సర్వోదయమండలి పేర్కొన్నది.

అల్వాలలో జరిగిన సర్వోదయ కార్యకర్తల సమావేశం ఈకార్యకర్తలు మరియు ప్రభుత్వ ఉద్యోగులపై అదనపు బాధ్యతల వేసినదని గ్రామీణ జీవితానికి క్రొత్త పునాదిని వేయుటకు పంచాయత్ కాన్సిళ్ళు ప్రధానపాత్రవహించాలని ఈ మెమొరాండంలో సూచింపబడినది. ఖాదీ మరియు గ్రామపరిశ్రమల బోర్డునుండి గూడా తగు సహకారం అవసరము. ఆర్థిక వ్యవస్థ వికేంద్రీకరణకు ఈబోర్డు తోడ్పడాలని కోరబడినది.

కేరళ కార్మికులపై పోలీస్ కాల్పులు

రాష్ట్ర ఐ. ఎన్. టి. యు సి. ఖండన

హైద్రాబాదు, జులై 31

ఐ ఎన్.టి. యు, సి. హైద్రాబాదు శాఖ అధ్యక్షులు జి. సంజీవరెడ్డి అధ్యక్షతన దానిఅనుబంధ కార్మికసంఘాల ప్రతినిధుల సమావేశం ఒకటి జరిగి కేరళలో కార్మికులపై పోలీసులు కాల్పులు జరపడాన్ని ఖండిస్తూ ఒక తీర్మానం చేయబడినది. ఈ తీర్మానములో ఐ.ఎన్.టి. యు. సి. యూనియన్లన్నీ సఫల జరిపి కేరళలోని కమ్యూనిస్టు ప్రభుత్వపు ఈ చర్యను ఖండించాలని కోరబడినది. మజ్దూర్ సంఘాన్ని గూడా ఇట్టిచర్య తీసుకోవాలని అభ్యర్థించడమైనది.

శబ్దానికి శబ్దం కలిస్తే నిశ్శబ్దం!

అమెరికా శాస్త్రజ్ఞులి కొత్త సూత్రం

ఫోర్టు మన్మవుత్, (న్యూజెర్సీ), జులై 31

శబ్దానికిశబ్దం కలిస్తే నిశ్శబ్దం అవుతుంది. అమెరికా సైన్యం శాలూకు శాస్త్రజ్ఞులుతమసూత్రం ఋజువుచేశారు. వారొక ఎలక్ట్రానిక్ ఇయర్‌ఫోను తయారుచేశారు. ఇది అవతలనుంచి వచ్చే శబ్దంకంటె హెచ్చుశబ్దం పుట్టించటంద్వారా దానిని నిశ్శబ్దంచేస్తుంది ధ్వనినితగ్గించటంలో ప్రయోగదశలో ఉన్న ఈ ఇయర్‌ఫోనువల్ల చాలా ఉపయోగం ఉండగలదనీ, ట్యాంకులలోనూ,విమానాలలోనూ, వ్యాపార వర్తమానాలు పంపటంలోనూ ధ్వని తగ్గించటానికి ఇది ఉపకరిస్తుందని అశిస్తున్నారు. స్పెషల్ ఇయర్‌పీస్‌లోని సూక్ష్మ మైక్రోఫోనుతో ఎక్కువశబ్దం చేసి కృత్రిమంగా నిశ్శబ్దాన్ని సృష్టించవచ్చును. ఈ మైక్రోఫోనులో పుట్టే శబ్దంకూడా బయటనుంచి వచ్చే శబ్దం అంతగా ఉంటుంది. అయితే ఇది దానికి ఎదురుగా ప్రసరిస్తుంది. ఇవి రెండూఢీకొన్నప్పుడు ఒకదానినొకటి తీవ్రంగాఎదుర్కొని పోరాడుతుంటవి. అందువల్ల నిశ్శబ్దం ఏర్పడుతుంది.

ప్రభుత్వ నిర్ణయము అసంతృప్తి కరం

హనుమంతరావు కమిటీ సిఫారసులపై ప్రభుత్వ నిర్ణయాన్ని గూర్చి మహాదేవ్‌సింగ్

హైద్రాబాద్, జులై 31

హనుమంతరావు కమిటీ రిపోర్టుపై ప్రభుత్వనిర్ణయాన్ని గూర్చి ప్రభుత్వపరంగా ఇవ్వబడిన వివరణకు మజ్దూర్ సంఘనాయకుడు బి. ఎస్. మహాదేవ సింగ్ సమాధానమిస్తూ శాశ్వత కార్మికులకు నెలసరి రు. 6 ఐనాతప్పనిసరి లాభం కలుగగలదని ఇవ్వబడిన హామీ సరికాదనినారు. ఈ రు. 6 హెచ్చింపు వేతనాల క్రమపరచడం వల్ల కలుగుచున్నదని ఇంతకుపూర్వం ఎలక్ట్రిసిటీ, పి. డబ్ల్యు. డి. వర్క్‌షాప్ వాటర్ వర్కుస్ కార్మికులకు వేతనములలో రు- 6 హెచ్చింపు ఇవ్వబడి మూడు నెలలతర్వాత ఉపసంహరింపబడినదని ఇప్పుడుప్రభుత్వం చేసినదల్లా వేతనాల క్రమపరచడం తప్ప మరేమీకాదని శ్రీ మహాదేవసింగ్ పేర్కొంటున్నారు. దీనినిప్రభుత్వం హనుమంతరావు కమిటి పైనిర్ణయంగా వ్యాఖ్యానించడంప్రజలను పెడత్రోవనపడవేయడం కన్నామరేమీకాదని వీరన్నారు. ఇంకా వీరు ఆర్థిక ప్రాతిపదికపై కార్మికుల పునర్ వర్గీకరణకు హనుమంతరావు కమిటీచేసిన సిఫారసును ప్రభుత్వం అంగీకరింపక పోవడంలో అర్థంలేదు. ప్రభుత్వం ఈ కమిటీ సిఫారసుల బుట్టదాఖలుచేసి మధ్యేమార్గాన్ని అనుసరించ దలచినచో అయిదు సంవత్సరాలనుండి ఈకమిటీ రిపోర్టుపై ఒక నిర్ణయానికిరాక కార్మికుల మధ్య పరచడం ఎందుకుఅని వీరు ప్రశ్నించారు.

ప్రభుత్వం ఇవ్వచూపుతున్న రు. 6 హెచ్చింపుగూడా ఆగస్టునుండిఅమలు పరచ బడగలదు. హనుమంతరావు కమిటీ తన సిఫారసులు ఆంధ్రప్రదేశ్ యేర్పడిన తేదీ 1956 నవంబర్ నుండి అమలుకు కోరియుండెను.

ప్రభుత్వనిర్ణయాలు ఇంకా అసంతృప్తికరంగా ఉండటం వల్లనే ఆగస్టు 27 నుండి సమ్మెకు కార్మికులు దిగదలుస్తున్నారని మహాదేవసింగు తెలిపారు.

చేతితయారీ వస్తువుల ఉత్పత్తి

రాష్ట్రాలకు కేంద్రప్రభుత్వ సహాయం

న్యూఢిల్లీ, జూలై 31

చేతితయారీ వస్తువుల ఉత్పత్తికి మార్కెటింగు సౌకర్యాల కల్పనకు మరికొన్ని పథకాలను భారతప్రభుత్వం మంజూరుచేసి వాటి నిర్వహణకు ధనసహాయాన్ని మంజూరు చేసింది.

జమ్మూ, కాశ్మీరు ప్రభుత్వానికి 2 లక్షల రూపాయలు, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి 15,000 రూపాయలు, అఖిలభారత చేతివృత్తుల సంస్థకు 1.18 లక్షల రూపాయలు ఋణం మంజూరు చేయబడ్డాయి. విశ్వభారతి విశ్వవిద్యాలయానికి 30,000 రూపాయలు మంజూరుచేయబడ్డాయి.

'కమ్యూనిస్టులు,సోషలిస్టులు ఇప్పటికీ సమ్మెల్ని ప్రోత్సహించడం విచారకరం'

వందలోపు ఆర్జించే ప్రతికార్మికునికీ లాభం కలిగించబడిందని ముఖ్యమంత్రి వివరణ

హైద్రాబాద్, జూలై 31

ప్రస్తుత క్లిష్ట పరిస్థితుల్లో కూడా ఉన్నంతలోనే కొంతయినా కార్మికులకు సహాయపడుతున్నప్పటికీ తృప్తిలేక కమ్యూనిస్టులు సోషలిస్టులు ఆగస్టు 27న కార్మికుల సమ్మెను ప్రోత్సహిస్తుండడం విచారకరమని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు విలేఖరుల గోష్ఠిలో అన్నారు.

"హనుమంతరావు కమిటీ నివేదిక ప్రకారం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మూలంగా వందరూపాయల వరకూ ఆర్జించే కార్మికునికి లాభం ఉంటుంది. ఇప్పటి నిర్ణయాలవల్ల ఎవరయినా కొందరు కార్మికులకు లాభం కలగక బోతున్నట్లయితే ఆ విషయం ఆలోచించడానికి ప్రభుత్వం సిద్ధంగానే ఉంది" అని శ్రీ సంజీవరెడ్డి వెల్లడించారు.

జీతాలహెచ్చింపునకు సంబంధించిన యిటీవలి ప్రభుత్వ నిర్ణయాలపై ఏ విధమయిన అనుమానాలున్నప్పటికీ కానుగాని కార్మిక మంత్రిగానీ తీర్పుడానికి సిద్ధంగానే ఉన్నామనీ, ట్రేడ్ యూనియన్ నాయకులు తమ సందేహాలను తెలుపవచ్చుననికూడా ముఖ్యమంత్రి అన్నారు.

ఉస్మానియా ఉద్యోగుల అదనపు కరవుభృతి

ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉద్యోగులకు మంజూరు చేయబడిన రు- 6 అదనపుకరవుభృతిని కొన్నాళ్ళు ఇచ్చి తరువాత మానివేశారట నిజమేనాఅని ప్రశ్నింపగా ముఖ్యమంత్రి యీ అదనపు కరవుభృతి ఖర్చు తట్టుకోడానికై నాలుగు నెలలవరకు సరిపోయే ధనాన్ని రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీకి గ్రాంటుగా ఇచ్చిందనీ ఇకపై తమపరిపాలనా విషయకమైన వ్యవహారాలలో ఖర్చులు తగ్గించుకొని అదనపుఖర్చుకు దోవచూసుకొనే బాధ్యత యూనివర్సిటిదేనని అన్నారు.

ఉస్మానియా యూనివర్సిటి నిర్వహణలో ఖర్చుతగ్గించే అవకాశాలున్నాయని కూడా ముఖ్యమంత్రిని పేర్కొన్నారు.

రాయలసీమ పరిస్థితి

రాయలసీమ జిల్లాలలో అదనుకు వర్షాలు కురువక పంటల పరిస్థితి అస్తవ్యస్తగా ఉన్న విషయమై ప్రభుత్వం జాగ్రత్తగా పరిశీలిస్తున్నదని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి విలేఖరులగోష్ఠిలో చెప్పారు.

శ్రీ సంజీవరెడ్డి రాయలసీమ జిల్లాల పర్యటన నుండి నేడే నగరానికి వచ్చారు.

వానలు లేక రాయలసీమలో వ్యవసాయ పనులన్నీ వెనుకబట్టాయనీ ఒక్క కోయిలకుంట్ల తాలూకాలో తప్ప కర్నూలుజిల్లా పరిస్థితి మాత్రం మెరుగ్గానే ఉందనీ ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

పశుగ్రాసంకూడా కొరతగా ఉండడమువల్ల నెల్లూరు నుండి లారీల్లో గడ్డి సీ చేరవేయవలసి వస్తున్నదని ఆయన చెప్పారు.

నాటికరువుతో పోల్చ వీలులేదు

అయినా రాయలసీమలో ప్రస్తుత పరిస్థితులను 1952 లో వచ్చిన కరువు పరిస్థితులతో ఏమాత్రం పోల్చే వీలు లేదనీ ప్రస్తుతానికి ఏమీ ఆందోళన అనవసరమనీ ముఖ్యమంత్రిఅన్నారు. ప్రజలు ధైర్యపడి లాభంలేదు, ధైర్యంగా పరిస్థితుల్ని ఎదుర్కొనాలి, ప్రభుత్వం వీలున్నంతవరకూ సాయపడి తీరుతుంది అని ఆయన తెలిపారు. కనీసం మరోపదిహేను దినాల్లోనైనా వానలుపడితే పరిస్థితులు బాగుపడతాయని ఆయన అన్నారు. వేరుసెనగ విత్తడానికి అదను దాటిపోయింది. అయితే ఇకపైతులు కొన్నులు మిరెట్లు విత్తుకోవాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

(యు. పి. ఐ)

ఏడాదిశిక్ష ఏడేండ్లకు మార్పు

హైద్రాబాద్, జులై 31

ప్రొద్దుటూరు మునిసిపల్ కమిటి అధ్యక్షుడుఎర్రంరెడ్డిగతజనరల్ ఎన్నికలలో కాంగ్రెసునుబలపరచాడన్న ద్వేషముతో మరణానికి చారితీసేలా కొట్టి చంపినందుకు కడప సెషన్స్ జడ్జి శ్రీ వెంకటరెడ్డి కొండారెడ్డి, ఎ. వెంకటరెడ్డి గారలకు విధించిన ఒకసంవత్సరపు కఠిన శిక్షను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జి శ్రీనివాసరావు నాయుడు ఏడు సంవత్సరాల కఠినశిక్షగా మార్చారు.

క్విలాన్-త్రిచూర్‌లలో అరెస్టులు

144సెక్షన్‌ను ఉల్లంఘించిన కారణంగా

త్రిచూర్, జులై 31

క్విలాన్-త్రిచూర్ ప్రదేశములందు అమలులోగల నిషేధపు టుత్తర్వుల ఉల్లంఘించిన కారణంగా దాదాపు వందమంది అరెస్టు చేయబడినారు. వీరంతా కాంగ్రెస్ ప్రజాసోషలిస్టు పార్టీ రెవల్యూషనరీ సోషలిస్టుపార్టీకి చెందినవారై ఉంటారని భావించబడుచున్నది.

ఆగస్టు 1 నుండి కాంగ్రెసు సభ్యత్వోద్యమం

ఈ యేడాది రెండు లక్షల సంఖ్య టార్జెట్‌గా నిర్ణీతమైందని పి. సి. సి. అధ్యక్షుని విజ్ఞప్తి

హైద్రాబాద్, జులై 31

కాంగ్రెసు ప్రాథమిక సభ్యత్వోద్యమాన్ని ఉత్సాహంతో చేపట్టి విజయవంతం కావించవలసిందిగా ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పిడతల రంగారెడ్డి కాంగ్రెసు మంత్రులనుండి గ్రామ కార్యకర్తలవరకూ ఎల్లరకూ నేడొక విజ్ఞప్తి చేశారు.

ఆగస్టు 1 నుండి వారం దినాల పాటు ప్రాథమిక సభ్యత్వోద్యమాన్ని కాంగ్రెసు చేపడుతున్నది.

కాంగ్రెసు సభ్యత్వోద్యమం ప్రతియేటా జరుగుతున్నదే. భారత జాతీయ కాంగ్రెసు ఆశయాలందు విశ్వాసముంచిన ఏ పౌరుడైనా నాల్గణాలు చెల్లించి కాంగ్రెసు ప్రాథమిక సభ్యత్వాన్ని స్వీకరింపవచ్చును.

కాంగ్రెసు సందేశాన్ని ఎంత మందికి వీలైతే అంతమందికి వివరించవలసిన తన ప్రాథమిక ధర్మాన్ని ఏ కార్యకర్తగాని మరువరాదని శ్రీ రంగారెడ్డి నేటి ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ మారు కాంగ్రెసు సభ్యత్వోద్యమం సందర్భంగా రాష్ట్రంలో రెండు లక్షల మందిని చేర్చాలని టార్జెటు నిర్ణీతమై ఉంది.

ఈ సందర్భంగా కాంగ్రెసువారులు రాష్ట్రం మొత్తంలో ఏ గ్రామాన్నీ విడవకుండా పర్యటించాలని శ్రీ పి. రంగారెడ్డి విజ్ఞప్తి చేశారు.

(ఎ-ఎన్-ఎస్)

ఇరాక్‌పై చేయివేస్తే జాగ్రత్త

పశ్చిమ రాజ్యాలకు రష్యా హెచ్చరిక

మాస్కో, జులై 31

నూతన ఇరాక్ రిపబ్లిక్‌కు వ్యతిరేకంగా పశ్చిమ రాజ్యాలు కుట్ర పన్నుతున్నవని ఇరాక్‌పై అని చేయివేసినచో తాను జోక్యం కల్గించుకొనక తప్పదని సోవియట్ ప్రభుత్వం ఒక ప్రకటనను చేసినది.

ఈ మధ్య లండన్‌లో బగ్దాద్ కూటమి రాజ్యాలు సమావేశమై స్వతంత్రత పొందినఅరబ్ రాజ్యాలపై క్రొత్త కుట్రలను పన్నినవని అమెరికా బ్రిటన్‌లు ఈ కుట్రలో అగ్రగామిగా ఉన్నాయని సోవియటు ప్రభుత్వం ఈ ప్రకటనలో పేర్కొన్నది.

.....

లైసెన్సులేని తుపాకి స్వాధీనం

నల్లగొండ, జులై 31

జులై 21 వ తేదీన నల్లగొండ తాలూకాకు చెందిన వావిళ్ళపల్లి (చిన్నకొండూరు నియోజకవర్గం)లో పంచాయతీబోర్డు సర్‌పంచ్ మారయ్య గారి వద్ద లైసెన్సులేకుండాఉన్న తుపాకిని నారాయణపురం సబ్ ఇన్‌స్పెక్టర్ గారు ఆచూకీతీసుకొని స్వాధీనంచేసుకొనిరి.

జోర్డాన్ తటస్థీకరణ ప్రతిపాదన

మధ్య ప్రాచ్యంలో శాంతి సుస్థిరతకై పరిశీలన

న్యూయార్క్, జులై 31

యునైటెడ్ నేషన్స్ ప్రధాన కార్యాలయములో పరిశీలింపబడుతున్న పథకాలలో జోర్డాన్ తటస్థీకరణ పథకం ఒకటి. మధ్యప్రాచ్యంలోశాంతిని సుస్థిరం చేయడానికి జోర్డానుతటస్థ రాజ్యంగా చేయాలనీ, ఈ విషయమై సమితి ప్రధాన కార్యదర్శి హామర్‌షెల్డు మరియు సమితిలోని బ్రిటిష్, అమెరికన్ ప్రతినిధుల మధ్య చర్చలు జరుగుతున్నవి సమితి ఆధ్వర్యములో జరిగే ఈ తటస్థీకరణ వల్లనే జోర్డాన్ నుండి బ్రిటిష్ సైన్యాల ఉపసంహరణ సాధ్యమవుతుంది. ఇందుకుగా నుయునైటెడ్ అరబ్ రిపబ్లిక్‌లో భేదం చేయబడదని నాసర్ ప్రభుత్వం గ్యారంటీ ఇవ్వాలట. జోర్డాన్ దేశం సిరియా, ఈజిప్టులను భౌగోళికంగా వేరు చేస్తున్నది. ఇది రెంటిమధ్య కలదు. దీని తటస్థీకరణవలన అదనంగా ఇజ్రాయిలుకు గూడా తన సరిహద్దు రక్షణలో మేలు కలుగుతుంది. లెబనాన్‌నుండి అమెరికన్ సైన్యాలు, జోర్డాన్‌నుండి బ్రిటిష్ సైన్యాలు ఒకేతడవ ఉపసంహరింపబడగలవు.

ఆగస్టు 9న యువజన కాంగ్రెస్ డే

హైద్రాబాద్, జులై 31

ఆగస్టు 9 వ తేదీన నిజాం కళాశాలలో 9 వ యువజన కాంగ్రెస్ దినోత్సవాన్ని ఆంధ్రప్రదేశ్ యూత్ కాంగ్రెసు జరుపగలదు. ఈ కార్యక్రమంలో హాకీ, బాస్కెట్‌బాల్, బాల్ బ్యాడ్‌మింటన్, వాలీబాల్ లందు ఒకరోజు టోర్నమెంటు ఇవిగాక ట్రాక్ అండ్ ఫీల్డుఆటలు చేర్చబడినవి. ఆగస్టు 9 వ తేదీలోగా గాంధీభవన్‌లోని ఆంధ్రప్రదేశ్ యూత్‌కాంగ్రెస్ కన్వీనర్‌కు ఎంట్రీలు చేరవలెను.

హెర్క్యులిస్ నిజానికి సైకిల్‌కంటె ఎక్కువైనది...

అది జీవిత భాగస్వామి

ఇంట్లో ప్రతి ఒక్కరు సైకిల్ త్రొక్కకపోయినా, ఒక హెర్క్యులిస్ కొని ఉంచుకుంటే, అది కుటుంబంలో అందరికీ ఉపయోగపడుతుంది. "అవ్వకు మందు తెచ్చేదా ?" "నాన్నగారు అలసిపోయి ఉండాలి, మార్కెటునుంచి కూరలు తెచ్చేదా ?" హెర్క్యులిస్ సైకిల్ ఉంటే, చిన్నచిన్న పనులకు పోయిరావడానికి ఎల్లప్పుడూ తమంత తాము సిద్ధమయేవాళ్ళు చాలమంది ఉంటారు. జీవితంలో మనిషికి హెర్క్యులిస్ ఉపయోగపడినంత కాలం పనికివచ్చే ఇతర వస్తువులు బహుకొద్దిగా ఉంటవి.

శ్రేష్ఠమైన సైకిళ్ళను తయారుచేయటంలో దాదాపు 50 సంవత్సరాలు గడించిన అనుభవంతో టి. ఐ. సైకిల్స్ వారి అధునిక కర్మాగారంలో హెర్క్యులిస్ దృఢంగాను, నిర్దుష్టంగాను తయారుచేయబడింది. అది అందంగా ఉంటుంది. ఏమాత్రం శ్రమ లేకుండా సాఫీగా నడుస్తుంది. అందువల్ల ఈ రోజుల్లో మీరు కొనగల సైకిళ్ళలో హెర్క్యులిస్ ప్రశస్తమైనది.

మీ సైకిల్ మీకు పెట్టుబడి
హెర్క్యులిస్
మీ డబ్బుకు ఉత్తమమైన ప్రతిఫలం



తయారీ : టి. ఐ. సైకిల్స్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ మద్రాసు

6 వ సంయుక్త వారము



తా॥ జగ్గయ్య, జానకి, ఆర్. నాగేశ్వరరావు, గిరిజ.

సాగర్ అలంకార్

హైదరాబాదు. సికింద్రాబాదు.

నేడు 3 ఆటలు: 2-30, 6-0, 9-30 గం॥

(CIMA) రాజశ్రీ పిక్చర్స్ (ప్రయివేట్) లిమిటెడ్ విడుదల.

10 వ సంయుక్త వారము

నేడే చూడండి!!

జలరుహాల రాజనందిని

N.T.రామారావు ... అంజలి ... రేలంగి ... గుమ్మడి

డైరెక్షన్ వేదాంతం రాఘవయ్య S.N.A.P.రిలీజ్.

దీపక్ రాజేశ్వర్

హైదరాబాద్. సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు:- 2-15, 5-45, 9-30 గం॥ నేడు 3 ఆటలు:- 2-30, 6-0, 9-30 గం॥

మరియు రామా టాకీస్ (చౌదరి)- వరంగల్.

(Cima) శ్రీ నేషనల్ ఆర్ట్ పిక్చర్స్ రిలీజ్

నేడు సా॥ 3-30 నుండి గొప్ప విడుదల

వృత్తి ధర్మమునకై ప్రేమ త్యాగముచేసిన యువతీ యువకులు.

డి. ఎస్. ఫిలిమ్స్

"హద్దుకడి"

(గేవాకలర్ నృత్యములు)

తా॥ షకీల్, జబీన్, మోతీలాల్, సజ్జన్, అమర్ నాథ్, పీర్జామునిఫ్,

ఒకే ప్రాయము:

చిత్రా స్టేట్ తాజ్‌మహల్

సికింద్రాబాద్. హైదరాబాద్. మల్లేపల్లి.

మరియు

రంజిత్ రాయ్‌చూర్. ముకరం జాల్నా.

వెంకటేశ్వర్ వరంగల్.

(Trupix) భారత్ ఫిలిమ్స్ ఎక్స్ఛేంజి విడుదల.

నేటి రాత్రి 4 వ సంయుక్త వారము నేటి రాత్రి

ఇంపైన పాటలు, మనోహర నృత్యములుగల మహత్తర చిత్రము

రూప్‌కళా పిక్చర్స్ సమర్పించు

* పర్వరిష్ *

తా॥ మాలాసిన్హా, రాజ్‌కపూర్, నజీర్ హుసేన్, లలితాపవార్, కృష్ణకాంత్, మహమూద్, మీనాకుమారి, రాధాకృష్ణ.

నిర్మాత: మహిపత్ రాజ్ షా. దర్శకత్వం: ఎస్. కె. కెర్కర్.

సంగీతం: దత్తారామ్. ఆర్టు: కన్నదేశాయ్.

ప్యాలెస్ అజంతా

హైద్రాబాద్. సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥

(Trupix) మ్యూజికల్ ఫిలిమ్స్ విడుదల.

దివిసీమలో వరదలు

అవనిగడ్డ, జులై 31

గత పది రోజులుగ వరదలు తగ్గ లేదు. మొన్నటినుండి వరద పెరుగు చున్నది. పులిగడ్డ అక్విడక్టుపై మూడ డుగుల నీరు ప్రవహించుచున్నది. 18 వ తేదీనుండి రాకపోకలు బందుఅయి నవి. పడవలమీదనే ప్రయాణంచేస్తూ యున్నారు.

పార్లమెంటు సభ్యులు శ్రీ మండలి వెంకట కృష్ణారావు, దివి తాలూకా తహశీలుదారు శ్రీ శ్రీరాములు నాయుడు. అసిస్టెంటు యింజనీరు శ్రీ రామకృష్ణారెడ్డి, డిప్యూటీ తహశీలు దారు శ్రీ వెంకట్రామయ్య, బందరు రెవిన్యూ పోస్టల్ ఇన్ స్పెక్టరు శ్రీ సూర్యారావు, బ్లాకు డెవలప్‌మెంటు సభ్యులు శ్రీ ఉప్పల కుటుంబయ్య, శ్రీ యం. వి. సుబ్బారావు. యువజన కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కేశవ పెరు మాళ్ళు, ఎదురుమొండి పంచాయితీ అధ్యక్షులు శ్రీ పైకం రాఘవయ్య గార్లు కలసి లాంచీలమీద వెళ్ళి నిన్న వరద ప్రాంతాలు చూచి వచ్చారు. కొత్తగా వేసిన సముద్రకట్ట వద్దకు వెళ్ళి పరిశీలించారు. ఎదురుమొండి, ఔంక పాలెం, నాచుగుంట, గొల్లలమంద, పలి చెట్లు దిబ్బ గ్రామాలు జలమయమైనవి వారినందరిని సురక్షిత ప్రాంతాలకు చేర్చుటకు ఏర్పాట్లు చేశారు.

ఈ వరదవలన 15 వేల ఎకరాల మెట్ట పైరులు దెబ్బతిన్నవి. పెదకళ్ళే పల్లివద్ద వెయ్యి ఎకరాలు మాగాణి మునిగింది ముడుగు కాల్వల గుండా వరద నీరు ప్రవేశించుటవలన దివి అయిలెండులో రెండు మూడు వేల ఎకరాలు మునిగింది సముద్ర కట్టకు కట్టుచున్న అవుట్ ఫాల్సు స్లూయిస్‌లు పూర్తి అయితే ముంపు తగ్గుతుంది. సముద్రపు కట్టవలన దివిసీమ ప్రజలకు చాలా లాభం చేకూరింది. ప్రతి సంవత్సరము వస్తూయున్న ముంపు బాధ లేకుండా తగ్గింది. రెండు మూడు రోజులలో వరద తగ్గగల సూచనలు కానవస్తూ యున్నవి.

ఆగస్టు 15 తర్వాత ముఖ్యమంత్రి ఢిల్లీ ప్రయాణం

మంత్రివర్గ విస్తరణాన్ని గూర్చి చర్చలకై

హైదరాబాద్, జులై 31

ఆగస్టు 15వ తేదీ తరువాత ముఖ్య మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి న్యూఢిల్లీ వెళ్ళుతున్నారు.

ఆ సందర్భంగా ఆయన ఢిల్లీలో హైకమాండ్‌తో రాష్ట్రమంత్రివర్గవిస్త రణ విషయం చర్చించగలరు. ఢిల్లీలో చర్చలు జరిపేవరకూ మంత్రివర్గ విస్త రణ విషయమై తానేమీ చర్చలు తీసు కోబోమని ముఖ్యమంత్రిశ్రీసంజీవరెడ్డి నేడు విలేఖరులతో అన్నారు.

ఒకరుఆంధ్రనుండి, మరొకరు తెలం గాణ నుండి మంత్రివర్గంలోకి కొత్తగా చేర్చుకోబడవలసిన విషయం పాఠకు లెరిగినదే.

తూ. గో. జిల్లా హరిజన సేవక సంఘం

శ్రీ బి. ఎస్. మూర్తిచే సాంఘిక సంక్షేమ కార్యాలయ సందర్శన

కాకినాడ, జులై 31

శ్రీ బి. ఎస్. మూర్తిగారు ఇటీవల తూ, గో. జిల్లా హరిజన సేవక సంఘం ఆఫీసుకువచ్చి, హాస్టలు, అంబరుచరఖా, సాంఘిక సంక్షేమ కార్యకలాపములు చూచి సంతృప్తి వెల్లడించిరి. హిందీలో పరీక్షలయిన బాలికలకు బహుమతు లిచ్చిరి. వారి అభివృద్ధికి కోరుతూ మాట్లాడిరి.

కళాయి మండలికి ప్రారంభోత్స వంచేస్తూ శ్రీ చెరుకువాడ నరసింహం పంతులుగారు యిది గాంధీజీ యొక్క నిర్మాణ కార్యక్రమములోని భాగ ములలో ముఖ్యమైనది అన్నారు బ్రిటిషు పరిపాలనలో యిట్టి సమష్టి కార్యకలాపముల నేకములనుస్థాపించి ప్రజలలో ఐకమత్యం ఏర్పర్చి దేశ స్వరాజ్యమునకు మార్గము కలుగజే సిరి ఖద్దరు ఉత్పత్తి, విదేశ వస్త్ర బహిష్కరణ, స్వయంపోషకత్వం మొదలైనవి అనేకములు ఉపయోగిం చిరి హిందీ గురించి చెపుతూ యిది నేర్చుకున్న ఉద్యోగస్థులకు, మరి యితరులకు ప్రత్యేక సౌకర్యములు, ప్రమోషన్లు ఏర్పాటుచేస్తే కొద్ది కాలం లోనే యిది జాతీయ భాషగా పరిగణింపబడుతుంది. వ్యతిరేకతపోతుంది అన్నారు. దేశ సౌభాగ్యమునకు ఉద్యోగస్థులు కొంత స్వలాభం వదలి ధర్మచింతతో ప్రజాభివృద్ధికోసం, మేలుకోసం పనిచేయాలంటే దానికి కూడా ప్రభుత్వం కొంత పనిచేయాల న్నారు. గాంధీజీ తలపెట్టిన కార్య ములకు వాలంటీర్లువలె కొందరు తయారైన ప్రతి ఆఫీసులోను పనులు బాగుగా జరుగుననిరి. అస్పృశ్యతా నివారణ గురించి అనేక ఉపమానము లిచ్చి ప్రజలను రంజింపజేసిరి. సమాజ వికాసం గ్రామాలలో నిర్మాణాత్మ కంగా వుంటే సౌభాగ్యముగలదనిరి.

తర్వాత శ్రీ ఊటుకూరి నరసింహా రావుగారు (రాష్ట్ర హ. సే. సంఘ కార్యదర్శి) మాట్లాడుతూ శ్రీ బి. యస్. మూర్తిగారికన్న రాష్ట్ర సెక్రటరీగా తాను హరిజన సమస్య గురించి చాలా బాధపడుచున్నాననిరి. హరిజనులు యింకా అస్పృశ్యులుగా వుండుట, వెనుకబడి వుండుట సహించ రానిది అనిరి. ఉత్తర హిందూస్థానం లోని కొన్ని ఉదాహరణలు, దక్షిణ మున వున్న కొన్ని ఉదాహరణములు చెప్పిరి. హిందూ సంఘం పై యీ బాధ్యత చాలా వుందని, అగ్ర జాతి యులే దానికి కారణమైనందున వారే దానికి పూనుకొని పనిచేయవలసిన బాధ్యతగలదనిరి.

శ్రీ శతకోపంగారు, శ్రీ ఫణి శాస్త్రిగారు, శ్రీ మ. పల్లంరాజు (ఎం. ఎల్. ఏ.)గారు, శ్రీ బి. ఎస్. మూర్తిగారు మొదలైనవారు అస్పృశ్యత, హిందీ, కళాయి మండలి వగైరా నిర్మాణ కార్యక్రమముల గురించి తమ తమ అనుభవాలను వెల్లడించి ప్రజలను రంజింపజేసిరి. కొందరు బాలికలు హిందీలో మాట్లాడిరి. హాస్టలు బాలికలు పాటలు పాడిరి. చుట్టుప్రక్కల గ్రామములనుండి హరిజన నాయకులు, యితర పెద్దలు, కాకినాడలోని పుర ప్రముఖులు యీ సభకు చాలమంది విచ్చేసిరి

శ్రీ దంటు భాస్కరరావుగారు అధ్యక్ష స్థానంనుంచి తాను యీ కార్యకలాపములకు చేదోడు వాదోడుగా వుంటారన్నారు. శ్రీ శతకోపం గారి అభివందనములతో సభ పూర్తి అయినది. బాలికలు జనగణమన గీతం పాడిరి.

హాస్టలులో 350 మందికి సమష్టి భోజనము ఏర్పాటు జరిగినది.

అస్పృశ్యతా నివారణ గోష్ఠి

పిఠాపురం శ్రీ వేణుగోపాల స్వామివారి ఆలయంలో "అస్పృశ్యతా నివారణ గోష్ఠి"ని శ్రీ సాక సూర్యచంద్రరాజు (అ. ని. ప్రచారక్) ఏర్పర్చిరి. ఇందు శ్రీ శతకోపం, శ్రీ నరసింహం పంతులు, శ్రీ ఊ. నరసింహారావు, శ్రీ ఫణిశాస్త్రి, శ్రీ అచ్చయ్యారావు ఎమ్.ఎల్.సి మొదలైన వారు పురప్రముఖులు, యితర గ్రామస్థులు పాల్గొనిరి. సమష్టి ప్రార్థనలు, విందు అనంతరం హైస్కూలు ఆవరణలో శ్రీ అచ్చయ్యారావు ఎమ్. ఎల్. సి. గారి అధ్యక్షతను బహిరంగ సభలో గోష్ఠిలో పాల్గొన్న కొందరు పెద్దలు ఉపన్యసించిరి సభ ఆద్యంతం గా ముగిసినది.

టర్కీ- సిరియా సైనికుల మధ్య కాల్పులు

డెమాస్కస్, జులై 31

టర్కిష్ సైనికుల తీసుకొని వెళ్ళు తున్నజీప్ సిరియా సరిహద్దులోనికి చొచ్చుకొని రావడంతో ఏడేహేను నిమిషాలసేపు సిరియన్ టర్కిష్ సైన్యాలు కాల్పుల జరుపుకొన్నవి.

టర్కిష్ జీపు సిరియా సరిహద్దులో నికి 55మీటర్లు చొచ్చుకొని వచ్చినదట. టర్కిష్ సైనికులు తుదకు ఉపసంహరింప బడినారు.

భారతదేశంలో పారిశ్రామికోత్పత్తి

ఈ ఏడాది మొదటినాలుగునెలల్లో పెరుగుదల

న్యూఢిల్లీ, జులై 31

ఈ ఏడాది మొదటినాలుగు నెలల్లో లభ్యమైనవివరాలనుబట్టి, ఇండియాలో పారిశ్రామికోత్పత్తి క్రమితగతిని అభి వృద్ధి చెందినట్లు తెలుస్తున్నది. ఇంజనీ రింగు సామగ్రి, లోహపదార్థములు, యంత్ర సామగ్రి, విద్యుత్పరికరాలు, రవాణా సాధనాల ఉత్పత్తి చెప్పుకో దగ్గంతగా అభివృద్ధిచెందింది. సిమెంటు, గ్లాజు, వస్త్ర పరిశ్రమలలో (ప్రత్తి పరిశ్రమ మినహా) కూడా ఉత్పత్తి అభి వృద్ధి చెందింది.

ఆగస్టు 7 న న్యూఢిల్లీలో కేంద్ర పారిశ్రామిక సలహా మండలి సమావే శంలో ఉత్పత్తిపోకడలనుగూర్చిసమీక్ష చేయడం జరుగుతుంది. 1958 జనవరి - ఏప్రిలు మధ్యకాలంలో సిమెంటు ఉత్పత్తి 22లక్షలటన్నులకు పైబడింది. 1957 లో మొత్తం 54 లక్షల టన్నుల సిమెంటు ఉత్పత్తి అయింది.

1958 జనవరి - ఏప్రిలు మధ్యకాలంలో 7530 డీజలు ఇంజన్లు ఉత్పత్తి అయాయి, 1957లో మొత్తం 16,548 డీజెలు ఇంజన్‌లు ఉత్పత్తి అయాయి. సమీక్షా కాలంలో 2,09,000 ఎలెక్ట్రిక్ ఫ్యాన్‌లు ఉత్పత్తి అయాయి. 1957లో మొత్తం 5,24,450 ఫ్యాన్‌లు ఉత్పత్తి అయాయి సమీక్షాకాలంలో 8.2లక్షల సైకిళ్ళు ఉత్పత్తి అయాయి; 1957లో ఉత్పత్తి అయిన సైకిళ్ళ సంఖ్య మొత్తం 70 లక్షలు.

నిరుడు 2.5 కోట్ల రూపాయల ఖరీదుచేసే యంత్ర పరికరాలు ఉత్పత్తి కాగా, సమీక్షా కాలంలో సుమారు 1.36 కోట్ల రూపాయల విలువగల యంత్ర పరికరాలు తయారయాయి 1957 లో మొత్తం 63,600 విద్యు చ్ఛోదితమైన పంపులు ఉత్పత్తి కాగా, సమీక్షా కాలంలో సుమారు 25,400 విద్యుచ్ఛోదితమైన పంపులు ఉత్పత్తి అయాయి.

1957 లో మొత్తం 469,200 అశ్వ శక్తి గల ఎలక్ట్రిక్ మోటార్లు ఉత్పత్తి కాగా, ఈ ఏడు మొదటినాలుగు నెలల్లో 1,91,400 అశ్వశక్తి గల ఎలెక్ట్రిక్ మోటార్లు ఉత్పత్తి అయాయి.

1957 లో 1,90,800 రేడియో రిసీ వర్లు ఉత్పత్తిఅయాయి; కాగా సమీక్షా కాలంలో 64,000 రేడియో రిసీవర్లు ఉత్పత్తి అయాయి. 1957లో 1,66,600 కుట్టుమిషన్‌లు తయారు కాగా, ఈ ఏడు మొదటి నాలుగు నెలల్లో 64,900 కుట్టు మిషన్‌లు తయారు అయాయి.

ఇకరసాయనికపరిశ్రమల విషయా నికి వస్తే, కాస్టిక్‌సోడా, సోడా ఆష్, కాగితం, అట్టలు, పవరు ఆల్కహాలు, గంధకామ్లం ఉత్పత్తి కొంత పెరిగింది.

1957 లో మొత్తం 4కోట్ల 35లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి కాగా ఈ ఏడాది మొదటినాలుగునెలల్లో 1కోటి 52 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి అయింది. ఇక లోహ పరిశ్రమలలో అల్యూమినియమ్ ఉత్పత్తి పెరిగింది. 1957 లో 7771 టన్నుల అల్యూమిని యమ్ఉత్పత్తికాగా, సమీక్షాకాలంలో 2,755 టన్నుల అల్యూమినియమ్ ఉత్పత్తి అయింది. సమీక్షాకాలములో 45,000 టన్నుల ఉక్కు ఉత్పత్తి అయింది.

మోటారు వాహనాలవంటి కొన్ని పరిశ్రమలలో విడిభాగాల దిగుమతిని పరిమితం చేయడంవల్ల ఉత్పత్తి కొంత తగ్గింది. గిరాకీ తగ్గినందువల్ల కొయ్య స్కూలు, ట్విస్టుడ్రిల్లులు, సాన చక్రాలు, లాంతర్లు ఉత్పత్తి కొంత తగ్గింది.

1957 లో పారిశ్రామికోత్పత్తి సూచిక 137.2 కాగా 1958 మొదటి పాదంలో పారిశ్రామికోత్పత్తి సగటు సూచిక 141.7 గా ఉంది.

గజ్వేలు ఉపఎన్నిక

బహుశా తేదీలు మారవచ్చు

హైద్రాబాద్, జులై 31

గజ్వేలు అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నిక తేదీలు బహుశా వాయిదా పడవచ్చునని నేడు ముఖ్యమంత్రి సూచించారు.

శాస్త్రీయకంగా ఆగస్టు 9వ తేదీని నామినేషన్ల నిమిత్తం గడువుగా ముఖ్యమంత్రి సూచించారు. కాని అక్కడి కలెక్టరు సలహాను అనుసరించి ఎన్నికల తేదీలు వాయిదా పడగలవని తెలుస్తున్నది. అధికవర్షాలవల్ల ప్రజల ప్రయాణాలకు రోడ్డు అనువుగా లేనందున యీ సమయంలో ఎన్నికలు జరిపే అవకాశాలుండవని ముఖ్య మంత్రి అన్నారు.

ఇక ఆత్మకూరు స్థానంనుండి ఉప ఎన్నికను ప్రస్తావించి ఇప్పటి వరకూ శ్రీ బెజవాడ గోపాలరెడ్డి రాష్ట్ర శాసనసభ్యుడేనని ఆయన రాజ్యసభకు ఎన్నికైన పిమ్మట ఆత్మకూరు ఉప ఎన్నికనుగూర్చి ప్రభుత్వం తేదీ నిర్ణ యం కావిస్తుందనీ ముఖ్యమంత్రి అన్నారు. (ఎ-ఎన్-ఎస్)

మశూచివ్యాధి నిరోధం

టీకాల ఉద్యమ విస్తరణ

న్యూఢిల్లీ, జులై 31

మశూచి వ్యాధి ఎక్కువగా వున్న చోట్ల టీకాల ఉద్యమాన్ని తీవ్రతరం చేయాలని కేంద్ర ఆరోగ్యమంత్రి శ్రీ డి. పి. కర్మార్కర్ బొంబాయి, ఒరిస్సా, మైసూరు, మద్రాసు, ఉత్తర ప్రదేశ్, పశ్చిమ బెంగాల్, మధ్య ప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల ఆరోగ్య మంత్రులకు లేఖలు వ్రాశారు.

మశూచి వ్యాధిని గురించి పూర్తి పరిశీలనలు జరిపి అది విస్తరించకుండా అరికట్టడానికి చర్యలను సూచించడా నికి భారతప్రభుత్వం ఒక కమిటీని నియమించగలదనీ, రాష్ట్రప్రభుత్వాలు కూడ అట్టి కమిటీలను నియమించా లని కోరినట్లు ఆరోగ్యమంత్రి వెల్లడిం చారు.

బొగ్గేరుమీద చెరువు

హైద్రాబాద్, జులై 31

నెల్లూరుజిల్లా ఉదయగిరితాలూకా కంపసముద్రం గ్రామం దగ్గర సుద్ద మడవద్ద బొగ్గేరుకు అడ్డంగా చెరువు నిర్మించుటకై రు 3,05,000 ల అంచ నాను లేక ప్రత్యక్ష, పరోక్ష ఖర్చు లతో సహా రు 3,46,775 ల అంచ నాను ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ నిర్మాణం యీ సంవత్సరం జరుగు తుంది

ఈ సంవత్సరం ప్రథమార్థంలోకొత్త పరిశ్రమలను నెలకొల్పడానికై తే నేం, పాత పరిశ్రమలను విస్తృతపరచడాని కై తేనేం 502 దరఖాస్తులు వచ్చాయి. వీటిలో పరిశ్రమల చట్టం క్రింద 420 పథకాలను ఆమోదించడం జరిగింది, 82 పథకాలు నిరాకరించ బడ్డాయి.

భారీ రసాయన పరిశ్రమలకు సం బంధించి 58 పథకాలు ఆమోదించ బడ్డాయి. పారిశ్రామిక యంత్ర పరి శ్రమకు సంబంధించి 34 పథకాలు, విద్యుత్తు యంత్రాల పరిశ్రమకు సం బంధించి 38 పథకాలు, ఔషధుల పరి శ్రమకు సంబంధించి 28 పథకాలు, గాజు కుంభాకార పరిశ్రమకు సంబం ధించి 37 పథకాలు, నూలు వస్త్రాల పరిశ్రమకు సంబంధించి 38 పథకాలు, కృత్రిమ పట్టు పరిశ్రమకు సంబంధించి 19 పథకాలు, కాగితం పరిశ్రమకు సం బంధించి 12 పథకాలు ఆమోదించ బడ్డాయి.

దీర్ఘకాలిక ప్రాతిపదికపై విదేశ పెట్టుబడులు లభించే సందర్భంలోమ లేదా కొన్ని సంవత్సరాలవరకు మనం విదేశ మారక ద్రవ్యం వెచ్చించనవస రంలేనిసందర్భాలలోమాత్రమేయంత్రి సామగ్రుల దిగుమతికి అనుమతి యివ్వ బడుతోంది.

నేడే 3-30 గం॥ నుండి గొప్ప విడుదల.

ఇంపైన పాటలు, సొంపైన నృత్యములతో కడుపుబ్బ నవ్వపుట్టించు గాథ.

ఈ.ఎల్ ఫిలిమ్స్ సమర్పించు

"అజి-బస్-యుక్రియ"

నటవర్గం: గీతాబాలి, సురేష్, జానీవాకర్, కమల్ మెహర, షమ్మి, గులాబ్, మారుతి, ఆగా.

నిర్మాత:- ఎఫ్. జి. మెహర. సంగీతం:- రోషన్.

దర్శకత్వం:- మహమద్ హుసేన్.

రాయల్ కృష్ణ

హైద్రాబాదు. హైద్రాబాదు.

మినర్వా సికింద్రాబాదు. షీష్‌మహల్ అమీర్‌పేట్.

మహేశ్వరి పిక్చర్స్ రిలీజ్.

(Trupix)

10 వ సంయుక్త వారము

ప్రతిభాశాలి

దొంగలున్నారు జాగ్రత్త!



రీగల్ & రహత్

హైద్రాబాద్. ముషీరాబాద్.

నేడు 3 ఆటలు: 3-0, 6-00, 9-30 గం॥

జి ఆర్ టాకీస్ చంద్రకాంత్

హనుమకొండ. రాయ్‌చూర్.

(CIMA) పూర్ణా విడుదల.

నేడే సా॥ 3-30 గం॥ మహత్తరమైన విడుదల.

అన్ని కుటుంబములకు అత్యుత్తమ సాంఘిక చిత్రం. ప్రతివారు తప్పక చూచి ఆనందించండి.

గాంధి & ఛోక్షి సమర్పించు

నయాఖదం

తా॥ బాలరాజ్‌సహాని, సులోచన, దేశిఇరాని, జేబినాజ్, లలితాపవార్, నజీర్ హుసేన్, ఆగ & భగవాన్.

దర్శకత్వం: ఎస్. కె. కర్లా. సంగీతం: శివరాంనారాయణ్.

దిల్‌షాద్ & కమల్

హైద్రాబాదు.

నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥

(Cima)

నేడు 3-30 గంటలనుండి మహోజ్వలమైన విడుదల.

బాలునికి న్యాయముచేకూర్చుటకై తమ జీవితములధారపోసిన యువతీ యువకుల ఉత్తమగాథ.

ఉద్రేకము, ఉత్సాహముగొల్పు ఉత్తమ చిత్రమును

వెండితెరపై చూచి

ఆనందించండి.

హంతకునికై ప్రెస్‌రిపోర్టర్ చేసిన సాహసకృషి.



నగీనా ఫిలిమ్స్ వారి,

★ పోస్టుబాక్స్ 999 ★

తా॥ సునీల్‌దత్, షకీల, పూర్ణిమ, లీలాచట్నీస్, తివారి, మనోరమ, అమర్‌నాథ్, మిర్జాముషర్రఫ్.

సంగీతము: కల్యాణ్‌జీవీర్‌జి. (నాగిన్ ఖ్యాతి). నిర్మాత దర్శకులు: రవీంద్రదేవ్.

ఒకేపర్యాయము :-

అశోక్ హైద్రాబాద్. & లిబర్టి హైద్రాబాద్.

తదుపరిమార్పు :-

మనోహర్ -- సికింద్రాబాద్.

(విజయా రిలీజ్)

(Trupix)

నాగార్జునసాగర్‌కు కేంద్రసహాయం

ప్రస్తుత ప్రగతి వేగాన్ని నిలువరించేందుకు లభించగలదని శ్రీ సంజీవరెడ్డి ఆశాభావం

హైద్రాబాద్, జులై 31

సింగరేణి బొగ్గుగనుల విస్తరణపథకాన్ని అమలుపరచడానికి కెట్టికష్టమూ ఉండబోదనీ ప్రస్తుతపు విదేశీ ద్రవ్యపు టిబ్బందులకు ముందుగానే అవసరమగు యంత్రాలకోసం వ్రాయడం జరిగిందనీ కాగా విదేశాలనుండి ఆ యంత్రాలు రావడంలో లోటుపాట్లుజరుగవని తానాశిస్తున్నాననీ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు పేర్కొన్నారు. సింగరేణి కాలరీల నిర్వహణ బాధ్యతను రాష్ట్రానికే ఉంచి వాటి విస్తరణకు అవసరమైనధనం మంజూరు చేయడానికి కేంద్రంఅంగీకరించినందు కాయన సంతృప్తిని వెల్లడించారు. తానూ ఉన్నతాధికారులూ తరుచు బొగ్గుగనుల్ని దర్శిస్తూ ఉంటామనీఅధికోత్పత్తికి తగు వాతావరణం సౌకర్యాలు కల్పించడంలో శ్రద్ధవహించగలమనీ ముఖ్యమంత్రి అన్నారు

రాష్ట్రంలో ఇతర పరిశ్రమల విషయాన్ని ప్రస్తావించి శ్రీ సంజీవరెడ్డి ఆంధ్ర ప్రదేశావతరణకు ముందుగానే ప్రాగాటూల్స్ కార్పొరేషన్‌నుమును పటి హైద్రాబాద్ ప్రభుత్వం కేంద్రానికి వశ పరిచిందనీ ఉస్మానియా విశ్వవిద్యాలయం మాత్రం కేంద్రానికి దక్కకుండా నిలిచినందుకు సంతోషపడుతున్నాననీ కేంద్రం కనుక వేరే విశ్వవిద్యాలయం స్థాపించదలిస్తేరాష్ట్ర ప్రభుత్వం అన్ని సౌకర్యాలూ కల్పిస్తుందనీ అన్నారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు కేంద్ర సహాయం

నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణంలో ప్రస్తుతపు ప్రగతి వేగాన్నే నిలుపడానికి గాను కేంద్రం ధనసహాయం చేయగలదనికూడాముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి అన్నారు. సాధారణముగా నాగార్జునసాగర్ కంట్రోలు బోర్డువారు మూడు నెలలకు బడ్జెట్ తయారుచేస్తారు దానిప్రకారంటార్గెట్ సాధించబడితే రెండో పని చేపట్టానికి సంసిద్ధంగా ఉంటారు. ప్రస్తుత ప్రగతి వేగాన్ని నిలుపడానికి అవసరమయిన ధన సహాయం కేంద్రంనుండి లభించగలదనే ఆశిస్తున్నాను. ఆగస్టు 7 న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీపాయ్ ఢిల్లీ వెళ్ళనున్నారు యీవిషయంకూడా మాట్లాడుతారు అనిముఖ్యమంత్రి నేడన్నారు.

ఆగస్టు 8 న ముఖ్యమంత్రి విజయవాడ, గుంటూరు నగరాలను సందర్శిస్తున్నారు. అప్పటికి గుంటూరుకుచేరుకోగల యు. పి. గవర్నర్ శ్రీ వి. వి. గిరితోపాటు ముఖ్యమంత్రి గుంటూరు సిమెంట్ ఫ్యాక్టరీని పరిశీలిస్తారు.

శ్రీ అల్లూరి ఆరోగ్యం

కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ అల్లూరినత్యనారాయణరాజుఆరోగ్యం పూర్తిగా కుదుట బడినందుకు ముఖ్యమంత్రి హర్షం వెల్లడిస్తూ శ్రీ రాజు సెప్టెంబరు మధ్యప్రాంతంలో ఢిల్లీవెళ్ళగలరని తెలిపారు.

ఎ.ఐ.సి.సి. సెషన్

ఆలిండియా కాంగ్రెసుకమిటిసమావేశం అక్టోబరులో హైద్రాబాదులో జరుగుతుందనీప్రదేశ్ కాంగ్రెసుకమిటీ అందుకవసరమైన ఏర్పాట్లన్నీ చేస్తుందనీ నేడు ముఖ్యమంత్రి పేర్కొంటూ యీసందర్భంగా పి. సి సి. అధ్యక్షులు శ్రీ పి. రంగారెడ్డి ఆగస్టు మొదటివారంలో ఢిల్లీ వెళుతున్నట్లు తెలియబరిచాడు.

సరిహద్దు సమస్యలు

ఆంధ్ర - మద్రాసు సరిహద్దు సమస్యలమేరకు పటాస్కర్ నివేదికయే అంతిమనిర్ణయమని ముఖ్యమంత్రి నేడు ప్రస్తావించారు ఈవిషయంలో ముసాయిదా బిల్లును కేంద్రం తయారుచేస్తున్నదనీ త్వరలోనే ఉభయప్రభుత్వాల ఆమోదానికి పంపబడుతుందనీ శ్రీ సంజీవరెడ్డి అన్నారు (ఎ. ఎన్. ఎస్.)

సామర్లకోటలో పారిశ్రామిక ఎస్టేటు

హైద్రాబాద్, జులై 31

సామర్లకోటలోని పారిశ్రామిక ఎస్టేటుకు ధర్మాదాయ, పరిశ్రమల శాఖామాత్యులు శ్రీ ఎ. భగవంతరావుగారు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంలో ప్రసంగిస్తూ పెట్టుబడి పెట్టకుండా వృథాగా వుండేడబ్బు యిక ఏమాత్రం ఉండరాదనీ,మిగిలిన ప్రతి రూపాయిని పరిశ్రమలలో పెట్టుబడి పెట్టాలనీ మంత్రిగారు సలహా యిచ్చారు. పరిశ్రమలలో పెట్టుబడి పెట్టగలిగిన స్తోమతు వుండి కూడా పెట్టనివారు దేశద్రోహులకంటె ఏమీ మెరుగైనవారు కారని మంత్రిగారు సూచించారు. పరిశ్రమల విషయంలో ఆంధ్రప్రదేశ్ యితర రాష్ట్రాలకంటే చాలా వెనుకబడివుంది.ప్రజలుతమశక్తి సంపదలను స్వల్ప తగాదాలలోనూ, దురుద్దేశపువిమర్శలతోనూ వ్యయపరచక నిర్మాణాత్మకమైన విమర్శలుచేసి దేశపురోగతి సత్వరం సాధించబడేందుకు తోడ్పడాలని మంత్రిగారు విజ్ఞప్తి చేశారు. వెల్లూరు. గుంతకల్లు, తిరుపతి పట్టణాలలో పారిశ్రామిక ఎస్టేట్లు స్థాపించాలనే ఆలోచనలు జరుగుతున్నవని మంత్రిగారు వెల్లడించారు. తన అభిప్రాయంలో రాజమండ్రిలో కూడా ఒక ఎస్టేటు ఏర్పాటుచేయటం వాంఛనీయమని పేర్కొన్నారు.

స్థానిక నాయకులు, డా॥ సన్యాసిరాజుగారు ప్రసంగిస్తూ సామర్లకోట పట్టణపు చారిత్రిక ప్రాధాన్యమును వివరించి, లోక కల్యాణార్థం ప్రజలందరూ పాటుపడాలని విజ్ఞప్తి చేశారు.

అంతకు ముందు కలెక్టరు, పరిశ్రమల, వాణిజ్యశాఖ జాయింట్ డైరెక్టరు ప్రసంగించారు.

తెలంగాణా రాజకీయ బాధితులు

హైద్రాబాద్, జులై 31

తెలంగాణా రాజకీయ బాధితుల సంఘ కన్వీనర్ ప్రేమ్‌రాజ్ యాదవ్ ఈ ప్రాంత రాజకీయ బాధితుల పరిస్థితుల బాగుచేయుటకు తమ సంఘం ఎ పి. సి. సి. కి చేసిన ప్రతిపాదనలు అలక్ష్యం చేయబడుతున్నవని ఈ విషయమై తగు చర్య తీసుకొనబడనిచో గాంధీభవన్ ముందుప్రదర్శనలు జరుపబడగలవని తెలిపారు.

.....

పాలేరు ఆనకట్ట

హైద్రాబాద్, జులై 31

నెల్లూరుజిల్లా కందుకూరు తాలూకా జిల్లెలమూడి గ్రామంవద్ద పాలేరుపై ఆనకట్ట నిర్మాణానికి, బిట్రిగుంట చెరువుకూ, పాకాల గ్రూపుకు చెందిన మరి నాలుగు చెరువులకు నీటి సప్లయి చేయుటకు కాలువ త్రవ్వటానికి రు 14,05,500 ల అంచనాను లేక ప్రత్యక్ష, పరోక్ష ఖర్చులతోసహా రు 16,00,000 ల అంచనాను ప్రభుత్వం మంజూరు చేసింది.

సికింద్రాబాదులోని హిందువుల శ్మశాన వాటిక

విస్తరణకై పురప్రముఖుల కృషి

సికింద్రాబాద్, జులై 31

సికింద్రాబాద్ ప్యారడైజ్ సినిమా హాలులో 27వ జులై తేదీని ప్రదర్శింపబడిన "పరివార్" అను హిందీ చలనచిత్రము పైనపేర్కొనబడిన శ్మశాన వాటికను పునరుద్ధరింప నుద్దేశింపబడినది. ఇది పెక్కు ప్రేక్షకుల నాకర్షించుట ముదావహము. శ్మశానవాటిక చాలదినములనుండి నిర్లక్ష్యము చేయబడుటచేతను, హైద్రాబాదు, ఆంధ్రరాష్ట్రమునకు ముఖ్యపట్టణ మగుటచే జనాభా విస్తారముగ పెరుగుటచేత నీయావశ్యకతయేర్పడినది 50,20,10, 5 రూపాయల విలువగల టికెట్లు ఈ సందర్భమున అమ్ముడు పోయినవి. సుమారు 6000 రూపాయలు వసూలు అయినటుల అంచనా వేయబడినది. స్థలవిస్తరణకు శ్రీ ప్రొద్దుటూరి గోపాలకృష్ణయ్య, శ్రీ చిదుర దూర్వాసులు, శ్రీ పొన్నాల అంతయ్య, శ్రీ బచ్చు లింగయ్యగార్లును,తదితరులును ఉదార విరాళముల నిచ్చుటకు వాగ్దానము జేసిరి.

మృతుల లక్ష్యము జీవుల కర్తవ్యమైయున్నది. దాదాపు అన్ని జాతులు తమ మృతులయెడ గౌరవము చూపుదురు. ఈజిల్లియనులు వారి మృత బంధువుల శరీరములకు యేదోచికిత్సగావించిచెడిపోకుండాశాశ్వతముగ నుంచగలిగిరి గ్రీకులు తమ మృతబాంధవుల శరీరములకంత్య సంస్కారముగావించవీలుబడనప్పుడుపశ్చిమాభిముఖులై తమ బంధువుల నామములు యెలుగెత్తి మూడు పర్యాయములు పిలిచి, వారి బంధువులయాత్మల సంతోషపెట్టజూచెదరు హిందువులగు మనము, అనాదినుండియా మృతబంధువుల శరీరముల దహనమొనరించుచున్నాము. యీ దహనము శరీరమును క్రమేణ అణువులక్రింద వేరుబరచక శీఘ్రముగ శరీరమునుదహించును.వీటన్నిటిలోనిమిడియున్న భావము, మృతులను గౌరవించుటయే.

మనపట్టణము యొక్క శ్మశాన వాటిక విస్తీర్ణము చాలక్లుప్తముగ, పట్టణమున 40,000 జనాభా వున్నప్పుడున్న విస్తీర్ణమే, యిప్పుడు నున్నది. అప్పటికన్న జనాభా ప్రస్తుతమున అయిదురెట్లు పెరిగినది. పట్టణము యొక్క సౌకర్యములు పెంపొందింప చేయ ప్రయత్నములలోశ్మశాన వాటిక పునరుద్ధరణ యొకటి.

మనపట్టణమునకొకప్పుడు వెలుపలనున్న శ్మశానవాటిక స్థానము ప్రస్తుతమున కేంద్రస్థలమును నాక్రమించుచున్నది. దహన పరుపబడు కళేబరములమీది పొగపొరుగునవున్న ఇండ్లకు వ్యాపించుచున్నది. రెండవ అంశము మృతకళేబరములు మనుష్యుల భుజములగాక మోటారు శకటము మీదగాని లేక యితర యే ర్పాటు వలనగాని శ్మశానమునకు గొంపోవ ఏర్పాటు గావలెను మూడవ అంశము. వాతావరణ స్థితులనుండి శ్మశానమునకు వెళ్ళువారలను రక్షించుటకు టిను మెడ్డుఅవసరము- యక్షుమేయరు (పురపాలకాధ్యక్షులు)ను, పించెను యింజనీయరులునగు శ్రీమాన్ ఆర్. కె. వాసుదేవుమొదలియార్,మరియు పించెను యింజనీయరులును కీ. శే. లగు శ్రీమాన్ వి- సి- ముత్తన్న మొదలియార్ల కృషిచే వాటికకు చేహూర్చబడిన స్థలమునకు ప్రహరిగోడ యేర్పాటుచేయుటకు ప్రయత్నములు జరుగుచున్నవి. శ్మశానమున కానుకొనియున్నట్టియు, యుదార స్వభావులును, పించెన్ ఎక్సైజు కమిషనరుగారునగు శ్రీ హుసేనుసాగర్ రంగారెడ్డిగారి స్వాధీనములో నున్న ఖాళీ స్థలమును శ్మశానవాటిక క్రిందికితెచ్చుటకు యత్నములు జరుగుచున్నవి. అందుచే అన్నివసతులు యేర్పాటుగాగలవు .....

తొమ్మిదవ తరగతి ప్రారంభోత్సవము

కొండపాక, జులై 31

శ్రీనంద్ కిషోర్‌సేన్ (మెదక్ కలెక్టర్)చే 25వ తేదీన స్థానిక పాఠశాలలో తొమ్మిదవ తరగతి ప్రారంభోత్సవము చేయబడినది. ఈ ఉత్సవము బాలభట గౌరవవందనముతో ఆరంభమైనది ఈతరగతి 42 మంది విద్యార్థులతో ఆరంభించబడినది. తదనంతరం బహిరంగ సమావేశం ఏర్పాటు చేయబడినది. మహ్మద్ జమీల్ అహమ్మద్ (ప్రధానోపాధ్యాయులు) నివేదికను వినిపించిరి. తరువాత విద్యార్థులకు మరియు కమ్యూనిటీ సభ్యులకు బహుమానములు పంచబడినవి. విద్యార్థులు పంచవర్ష ప్రణాళిక మరియు క్రొత్త తరగతుల అనుమతి గురించి చక్కని బుర్రకథను ప్రదర్శించిరి. డిప్యూటీ కలెక్టరు మెదక్ డి ఇ.ఓ.లు ప్రసంగించిరి. శ్రీ డి.నార్సింహారెడ్డి(అధ్యక్షులు విద్యాకమిటీ) కృతజ్ఞతలతో సమావేశము సమాప్తమయినది. అల్పాహారవిందు తరువాత వన మహోత్సవము జరుపబడినది. పాఠశాలలో ప్రాఫ్టు సెంటర్ ప్రారంభోత్సవముతో కార్యక్రమములు ముగిసినవి.

లేఖావళి

ఆంధ్ర ప్రదేశ్‌లో ఇంజనీరింగ్ కాలేజీలు

అయ్యా!

ప్రయివేటు రంగంలో వైద్య కళాశాల ఏర్పాట్లు కాకినాడలో చాల విజయవంతంగా సాగుతున్నవి. అటులనే తిరుపతి, వరంగల్లులలో కూడ వైద్య కళాశాలలను ఏర్పరచుటకు ప్రయత్నములు జరుగుతున్నట్లు పత్రికలలో చూచుచున్నాము. నిజానికిఇదిఎప్పుడో జరుగవలసినది. ఎందరో తెలుగు విద్యార్థులు వేలలో డొనేషన్ ఇచ్చి ఉడిపి మొదలయిన చోట్ల కాలేజీలకు వెళ్ళుచున్నారు. అందువలన ఈ పద్ధతిలో మన రాష్ట్రములోనే అట్లు కాలేజీలను ఏర్పరచుటముదావహము కానిఇటువంటి కాలేజీలు ఇంజనీరింగు శాఖలో గూడా ఏర్పాటుచేయడానికి ప్రయత్నాలు జరగాలి బెంగుళూరు మొదలయిన చోట్ల ఏర్పాటు చేయబడిన ఇంజినీరింగు కాలేజీలలో డొనేషన్లు కట్టుచు ఎందరో తెలుగు విద్యార్థులు చదువుచున్నారు. ఏడు ఇంజినీరింగు కాలేజీలున్న మద్రాసు రాష్ట్రంతోను, 5 ఇంజనీరింగు కాలేజీలున్న మైసూరు రాష్ట్రంతోను పోలుస్తే నాలుగు ఇంజినీరింగు కాలేజీలు మాత్రమున్న మన రాష్ట్రం ఇంజినీరింగు చదువులో చాల వెనుకబడియున్నదని చెప్పక తప్పదు. ఇంకా రెండు ఇంజినీరింగుకళాశాలలనైనా ఏర్పాటు చేయాలి పై వైద్య కళాశాలలవలెనే వాటిని గూడ ప్రయివేటు రంగంలో ఏర్పాటుచేసేందుకు ప్రయత్నాలు జరగాలి. గుంటూరు-బెజవాడ ప్రాంతము, వరంగల్లు ఇందుకు తగిన ప్రదేశాలు వ్యక్తులు ముందుకువస్తే తప్ప ప్రభుత్వం ఇంజినీరింగు కళాశాలను ఏర్పాటు చేయరాదని నిర్ణయం జరిగింది గాన, ఈ చదువులలో మనము బాగా వెనుక పడకముందే, మన రాష్ట్రంలోని ప్రముఖులు ఇట్టి ఇంజినీరింగు కళాశాలలను ఏర్పాటు చేయుటకు తగు ప్రయత్నములు చేయుదురని కోరుచున్నాను.

ఇట్లు

జి. వి. వి. శర్మ

మద్రాస్

31-7-58.

శ్రీ లలితా యాగము

హైద్రాబాద్, జులై 31

హైదరాబాదు గౌళీగూడ రామమందిరములో శ్రీ శివప్ప చయనులుగారి యాజమాన్యమున శ్రీ అడ్లూరి సీతారామశాస్త్రిగారు, శ్రీ నూకల సత్యనారాయణ శాస్త్రిగార్ల ఆధిపత్యమున శ్రీ లలితాత్రి శతీ యాగము అధిక శ్రావణశుక్ల ప్రతిపత్తు మొదలుకొని పౌర్ణమాస్య వరకు నిర్విఘ్నంగా జరుపబడినది. దీనిలో ప్రతినిత్యము ఇరువది మంది సువాసినీల లెక్కన 15 దినములలోను 3 వందల మంది సువాసినీలపై శ్రీలలితాత్రిశతీ నామములలోని ఒక్కొక్క నామమును ఆవాహనము చేసి త్రిశతీ యాగము పూర్తిచేయబడినది. పై సువాసినీలే కాక ప్రతినిత్యము 2 వందల మంది సువాసినులకు బ్రాహ్మణులకు బీదలకు అన్నదానము జరుపబడినది. సమాప్తి దినమునందు 20 మంది దంపతులకు 9 గజముల చీర చాపులు సమర్పింపబడినవి వస్త్రములకే ప్రత్యేకించి 1 వేయి రూపాయలు కావచ్చును. ఇది కాక అన్నదానమునకు సుమారు ఒక వెయ్యి రూపాయలు కావచ్చును.

అనేకులు దేవీ భక్తులు, ఇష్టులు, మిత్రులు, ఈ కార్యమునకు తమమనోధనములతో సహాయంచేసి తమ తమ ధనమును సద్వినియోగ మొనర్చుకొనిరి. (ఒవి)

శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య షష్టిపూర్తి సన్మానము

బందరు, జులై 31

రైతుపెద్ద శ్రీగొట్టిపాటి బ్రహ్మయ్య షష్టిపూర్తి సందర్భముగా సన్మానము చేయుటకును, ఆంధ్ర రాజకీయ రంగములో అరితేరిన కాంగ్రెసు నాయకులుగా వారు చేసిన సేవకు జ్ఞాపకచిహ్నముగ వారిపేరుతో జిల్లాకాంగ్రెసు భవనముపై బహ్మయ్యహాలును యేర్పాటు చేయుటకును నిర్ణయిస్తూ బందరులో పార్లమెంటు సభ్యులు శ్రీ మండలి వెంకట కృష్ణారావు అధ్యక్షతను జరిగిన కృష్ణాజిల్లా రైతు కాంగ్రెసు కార్యకర్తల సమావేశములో తీర్మానించబడింది.

ఆగస్టు ఐదవ తేదీన జిల్లాలోని పెద్దలనందరిని ఆహ్వానించి సన్మాన సంఘము యేర్పాటు చేయడానికి జిల్లారైతు కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ గుత్తా వెంకట సత్యనారాయణరావుకు అధికారమిచ్చారు.

ఈ సంవత్సరము డిసెంబరు శివ తేదీకి శ్రీ బ్రహ్మయ్యకు అరువది యేండ్లు పూర్తి అవుతాయి. కనీసము ముప్పదివేల రూపాయలు వసూలుచేసి ఘనంగా సత్కరించాలని ప్రయత్నాలు సాగుతున్నాయి

రు. 6/- లకు రిస్టువాచ్

15 జూయల్సు రిస్టువాచ్ గ్యారంటీ 10 సం॥ లు గలిగి ట్టిది రు. 6/- లకు లభించును. ఎక్కడా ఇంతకు చౌకగా దొరకదు. మా వద్దనే దొరుకును. రైను పద్ధతి గలదు.

పోస్టేజి అధికము వెంటనే వ్రాయండి. వచ్చినచో వాపసు యివ్వబడును.

American Treding Agency
[G. P. H] Bahadurgarh
Near Delhi.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ అబ్కారి శాఖ

ప్రకటన

మొహత్మీము అబ్‌కారి జిల్లా హైద్రాబాదు
సౌత్ వర్క్ ఆఫీసు, నారాయణగూడ, హైద్రాబాద్.

ఇందు మూలముగా అబ్కారి మాములాలు తీసుకొనగోరే వారికి తెలియపరుచుట యేమనగా రాబోవు సంవత్సరము అనగా 1958—59 ఇ. ముతాబిఖు సాల్ సన్ 1368 ఫసలీ కల్లు, సారాయి, నారాయణగూడ విదేశి సారాయి మరియు డిసేచర్డు స్పిరిటు మాములాలు మొహత్మము సాహెబు అబ్కారి జిల్లా హైద్రాబాదు సవుత్ ఆఫీసు నారాయణగూడలో క్రింద వివరింపబడిన తేదీలలో హరాజులు జరుపబడును.

తారీఖు	
13-8-1958 మరియు 14-8-1958	మొత్తం కల్లు దుకాణాలు సికింద్రాబాదు, హైద్రాబాదు సిటి కల్లు గ్రూపులుసవామి కల్లు దుకాణాలు ఇందులో సర్కిల్ సికింద్రాబాదు, బొలారమ్- హైదరాబాదు నార్తు- సర్కిల్ నెంబరు 132 హైద్రాబాదు సవుత్‌లో వున్న మొత్తం కల్లు దుకాణాలు వుండును
16-8-1958	క్రింద వ్రాయబడిన తాలూకాలలోని మొత్తం కల్లు దుకాణాలు 1. తాలూక మేడిచల్, 2. తాలూక షాబాద్, 3. తాలూక హైద్రాబాదు గర్బి, 4. తాలూక హైద్రాబాదు సర్కి,
17-8-1958	క్రింద వ్రాయబడిన తాలూకాలలోని మొత్తం కల్లు దుకాణాలు 1. తాలూక తాండూర్, 2 తాలూకా వికారాబాద్. 3. తాలూక పర్గి. 4 తాలూక ఇబ్రాహింపటన్.
18-8-1958	1. జిల్లా హైద్రాబాద్ వార్డులోని మొత్తం సారాయి దుకాణాలు. 2 జిల్లా హైద్రాబాదు సవుత్‌లోని మొత్తం సారాయి దుకాణాలు.
20-8-1958	1. జిల్లా హైద్రాబాదు నార్తు వ సవుత్‌లోని మిగులుబడిన మొత్తం సారాయి వ కల్లు దుకాణాలు. 2. జిల్లా హైద్రాబాదు నార్తు వ సవుత్‌లోని మొత్తం నల్లమందు గంజాయి దుకాణాలు- ఈ దుకాణాలు 1-10-58 నుండి 31-3-59 వరకు మొత్తం ఆరు నెలల కొరకు—
10 సెప్టెంబరు 1958	1. జిల్లా హైద్రాబాద్ సౌత్ లోని మొత్తం డిసేచర్డు స్పిరిటు దుకాణాలు. 2 జిల్లా హైద్రాబాదు నార్తులోని మొత్తం డిసేచర్డు స్పిరిటు దుకాణాలు. 3. జిల్లా హైద్రాబాద్ నార్తులోని విదేశి సారాయి దుకాణాలు. 4. జిల్లా హైద్రాబాద్ సౌత్‌లోని విదేశి సారాయి దుకాణాలు.

సం. మహమ్మద్ అబ్దుల్ హకీమ్ యం. ఎ.
మొహత్మీము, అబ్కారి జిల్లా, హైద్రాబాద్ సౌత్.

ఎదురు చూడండి! ఎదురు చూడండి!

త్వరలో మీ అభిమాన థియేటరులయందు

రాజ్‌కమల్ కళామందిర్ వారి

Rajkamal

* మౌసి *

దర్శకత్వం:- ప్రభాత్ కుమార్.

ప్యారడైజ్ - సికింద్రాబాద్‌లో సడచుచున్నది.

బహుమతి పొందిన "దో ఆంఖేఁ బారా హాత్"

నిర్మాత, దర్శకత్వం:- వి. శాంతారాం.

ఆగస్టు 6వ తేదీ వరకు మాత్రమే.

నేడు సా॥ 3-30 గంటలకు గొప్ప ప్రారంభము

నగరములో మరియొక మహోన్నతమైన నూతన థియేటరు.



శీష్ మహల్

అమీర్‌పేట్ - హైద్రాబాద్.

ఆంధ్ర ప్రదేశ్‌లోని ముఖ్య ప్రదేశము. ఫోన్. నెం. 2182.

అధునాతన పరికరములు, ఫర్నిచర్‌తో తయారుచేయబడినది.

ఈగల్ ఫిలిమ్సు, అత్యుత్తమ వినోదచిత్రము

★ "అజిబ్ యుక్రియ" ★

సంగీతం: రోషన్. దర్శకత్వం: మహమ్మద్ హుసేన్.

(Trupix)

Edited Printed and Published by N. Narotham Reddy M A. for the Golkonda Publications Ltd at the Golkonda Patrika Press Hyderabad (A.P)